GOLKONDA PATRIKA
Hyderabad . Dt.

పుట 9 ... సంచిక 127
జిలు 4 ... వెల 0-1-0
హైదరాబాద్ ... శనివారం
15—9—1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 RegH45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

కొలంబో దేశాల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 14: సూయజ్ కాలువ పరిస్థితిని చర్చించడానికి కొలంబో దేశాల ప్రధాన మంత్రుల సమావేశం జరుగగలదని దౌత్యవర్గాలలో భావించబడుతుంది. రేపు సిలోన్, ఇండోనేషియా, బర్మా, పాకిస్తాన్ దేశాల దౌత్యప్రతినిధులతో ప్రధాని నెహ్రూ సమావేశం అవుతుండటం ఈ విషయంలో తొలిదశగా భావించబడుతున్నది. కాలువ సమస్యను నిర్వాణ ఆసియా దేశాల అభివృద్ధి, ప్రపంచ శాంతి పరిరక్షణకూ అవసరమని ఈ వర్గాలలో భావించబడుతున్నది.

కార్మిక సమ్మెను వాయిదా వేయడానికి ఎ. హెచ్.టి.యు.సి. నిర్ణయం

మజ్దూర్ సంఘంతో రాజీ సంప్రతింపుల వైఫల్యం

హైదరాబాద్, సెప్టెం 14

కార్మిక సమ్మెను తలపెట్టిన రాష్ట్ర మజ్దూర్ సంఘానికి అనుబంధించబడిఉన్న ఆరు కార్మిక సంఘాలకు, ఆ కార్మికులు పనిచేసే సంస్థల యజమానులకు మధ్యగల వివాద పరిష్కారానికి నేడు ప్రారంభమైన రాజీ చర్చలు విఫలమైనవి. రాజీ సంప్రతింపులు ముగించబడినవి కూడ.

అందువలన 17,000 మంది కార్మికులుగల మజ్దూర్ సంఘం అక్టోబర్ 19 నుండి సమ్మెను ప్రారంభించవచ్చునని సంఘ ప్రతినిధి ఒకరన్నారు.

ప్రభుత్వ ప్రతినిధులు తమశాఖలు కార్మికులు కోరిన విధంగా వేతనాల హెచ్చింపుకు సిద్ధంగా లేవనీ, రాజీ సంప్రతింపుల్ని వాయిదా వేయవలసిందనీ కన్సిలియేషన్ ఆఫీసర్ శ్రీ భరద్వాజ్‌ను కోరారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం తన నివేదికను సమర్పించేవరకూ ఈ సంప్రతింపుల్ని వాయిదా వేయాలన్నారు.

కార్మికుల ప్రతినిధులు శ్రీ టి. గోవిందసింగ్ ఎం. గోవిందా చారి గారలు కార్మికుల సమ్మె నోటీసును యిదే చివరిరోజుఅనీ, రాజీ చర్చలు సెప్టెంబరు 3 నుండి ప్రారంభమై నేటితో అంతంకావలసి ఉన్నదనీ అన్నారు. సంప్రతింపుల్ని మరొకసారి వాయిదా వేయడానికి అధికారి ఆమోదించారు.

సమ్మెకుగాను ప్రజల సానుభూతిని పొందే నిమిత్తం రేపు ఒకవిధ శ్రాంతాలనుండి కార్మికుల ఊరేగింపులు జరుగుతాయి.

సూయజ్‌పై ఒప్పందం

1888 సంవత్సరపు దాని ప్రాతిపదికపైనే చేసుకొన సిద్ధమని నాసర్

బ్యారిస్, సెప్టెం 14

సూయజ్ కాలువద్వారా నౌకల రవాణాకై 1888 సంవత్సరపు కాన్‌స్టాంట్‌నోపుల్ కన్వెన్షన్‌నే ప్రాతిపదికగా ఈజిప్టు సంతృప్తిపడుతున్నదని ఈజిప్టు అధ్యక్షులు గమాల్ అబ్ దుల్ నాసర్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఈజిప్టు ఈ ఒప్పందానికి కట్టుబడిఉంటుందని ఇదే ప్రాతిపదికపై కొత్త అంతర్జాతీయ ఒప్పందాన్ని చేసుకొనుటకు తాను సంసిద్ధమేనని అన్నాడు ఆతను.

సుహ్రావర్దీకి ఏడు శాఖలు

పాక్ మంత్రుల పోర్టు ఫోలియోలు

కరాచి, సెప్టెం 14

పాకిస్తాన్ నూతనప్రధాని శ్రీ హెచ్.ఎస్. సుహ్రావర్దీ నేడు తన మంత్రివర్గ పోర్టుఫోలియోలను ప్రకటించాడు. తాను ఏడు శాఖల్ని స్వీకరించాడు.

సుహ్రావర్దీ (ప్రధాని) -రక్షణ, కాశ్మీర్ వ్యవహారాలు, సరిహద్దు ప్రాంతాలు, ఆర్థిక వ్యవహారాలు, విద్య, ఆరోగ్యం, న్యాయ, కాందిశీకులు, పునరావాసశాఖలు.

మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్-విదేశాంగ వ్యవహారాలు, కామన్వెల్తు సంబంధాలు.

అబ్ దుల్ ముస్సూర్ అహ్మద్:-వాణిజ్య, పరిశ్రమలు.

సయ్యిద్ అజాద్ అలీ- ఆర్థిక శాఖ.

అబ్దుల్ ఖలేక్- కార్మిక వర్క్స్.

గులాం అలీ కాల్పూర్- అంతర్ వ్యవహారాలు.

జల్ దార్ అహ్మద్-ఆహారం, వ్యవసాయం.

యువకులు ప్రజాస్వామ్య వ్యవస్థను జయప్రదం చేయాలి

నమ్మెలు, ఆందోళనలకు పూనుకొనరాదని అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెం 14

యువకులు కష్టించి సాధించిన దేశస్వాతంత్ర్యాన్ని పరిరక్షించి, ప్రజాస్వామ్య వ్యవస్థను జయప్రదం చేయాలని లోకసభ స్పీకర్ శ్రీమాడభూషి అనంతశయనం అయ్యంగార్ నేడు లాకళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు.

భారతదేశం ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామిక దేశాలలో ఒకటని ఆయన పేర్కొన్నారు- బలప్రయోగంతో ఏర్పడిన నియంతృత్వంవలె గాక న్యాయబద్ధమైన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనినది. అందువలన నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడూ న్యాయశాస్త్రజ్ఞానాన్ని కలిగిఉండి మంచి, చెడ్డల విచక్షణను చేయాలి.

న్యాయవాదులు దేశంలోనూ ఎంతో కృషిచేశారు- మహాత్మా గాంధీ, పటేల్, నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్ లాయర్లే, ప్రస్తుతం న్యాయవాదవృత్తి సరియైన స్థితిలోలేదని, వారు ధనానికు పెంపొందించుకొన్నారనీ శ్రీఅయ్యంగార్ అన్నారు. తియ్యని నాలిక, తన క్లయింట్ల ప్రయోజనాల్ని పరిరక్షించే సమర్థత ఉన్న ఏ న్యాయవాదీ తన వృత్తిలో విఫలుడు కాడు.

ఆంధ్రులంతా విశాలమౌతున్న సమయంలో తాను హైదరాబాద్‌లో ఉన్నందుకు సంతోషిస్తున్నానని ఆయనన్నారు.

మైనారిటీలకు రక్షణ

అయ్యంగార్ నేటి సాయంత్రం కాలాజీ భవనంలో కమిటీల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రాల పునర్విభజన చట్టంలో భాషావిషయిక మైనారిటీలకు తగురక్షణలు కల్పించబడినవన్నారు- ఏకభాషా రాష్ట్రంలో ఏభాషా విషయిక అల్పసంఖ్యాకులూ భయపడవలసిన అవసరంలేదని ఆయనన్నారు- వారు ఎట్టి ప్రత్యేక హక్కుల్ని కోరరాదన్నారు- వారు ఆయా ప్రాంతీయ భాషను నేర్చుకొని ఆ ప్రజలలో భాగంగా అయిపోవాలని ఆయనన్నారు- భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల నిర్మాణం ప్రజాస్వామ్య వ్యవస్థ ఆరోగ్యకరముగా అభివృద్ధి చెందడానికి అవసరమని ఆయనన్నారు. "నేనుఆంధ్రుణ్ణి అయినా యింటిలో నా మాతృభాష తమిళం మాట్లాడుతాను. నాకు తెలుగు కూడ బాగావచ్చు- నాపిల్లలందరూ తెలుగులోనే విద్యాభ్యాసంచేశారు" అని శ్రీ అయ్యంగార్ అన్నారు.

విశాఖపట్నం రేవు

రైల్వేశాఖనుండి ట్రాన్సుపోర్టు శాఖకు బదిలీ

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 14

విశాఖపట్నం రేవు నిర్వహణ, యాజమాన్యాలను 1956 అక్టోబర్ 1 నుండి రైల్వేల మంత్రాంగం నుండి ట్రాన్సుపోర్టు మంత్రాంగానికి మార్చడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినది.

ఈ పోర్టు 1946 ఏప్రిల్ 1వ అప్పటి యుద్ధరవాణా శాఖనుండి రైల్వేశాఖకు మార్చబడింది- దానిని తిరిగి ట్రాన్సుపోర్టు శాఖకు మార్చే విషయంలో పరిశీలనలో ఉంటూ వచ్చింది- దేశంలోని ప్రధాన రేవుల్ని ఒకశాఖ క్రిందికి తెచ్చేనిమిత్తం దీన్ని కూడ ట్రాన్సుపోర్టుశాఖకు బదిలీ చేయాలని పార్లమెంటు అంచనాల కమిటీ సిఫారసు చేసింది.

ఐన సమ్మె చేయడానికే మజ్దూర్‌సంఘ నిర్ణయం

రాష్ట్ర కార్మిక సంఘాలలో సమ్మె విషయమై విభేదాలు

మహదేవ్ సింగ్‌పై మక్దూం ఏమర్చ

హైదరాబాద్, సెప్టెం 14

సెప్టెంబర్ 18 వ తేదీనుండి ప్రారంభంకావలసిఉన్న కార్మిక సమ్మెను కమ్యూనిస్టుల ఎ.హెచ్.టి.యు.సి రాజీచర్చల ఫలితాన్ని వేచిచూడడానికిగాను వాయిదావేసింది. అయితే మజ్ దూర్ సంఘం అనుకున్న ప్రకారం సమ్మెను ప్రారంభింపగలదని రాజీ సంప్రతింపులు విఫలమైన తరువాత ఆసంఘ ప్రతినిధి అన్నారు.

కమ్యూనిస్టులఆధీనంలోగలఅఖిల హుయిద్రాబాదు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు (ఎ-హెచ్-టి-యు-సి-) అధ్యక్షుడు శ్రీ మక్‌దుం మొహియుద్దీన్ నేడిక్కడ విలేకరుల సమావేశాన్ని జరిపి ప్రభుత్వ రాజీప్రతిపాదనలలో పొల్గొనవలసిఉన్న కార్మిక సంఘాలు ప్రస్తుతం రెండు మార్చులూ సాధ్యంకాదనే ముఖ్యమంత్రి ప్రకటనకు విరుద్ధంగా వ్యవహరించడం గనుక రాజీచర్చలు విఫలంకావడం తథ్యమన్నారు.

ప్రభుత్వం వాస్తవంగా ఈ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని అభిలషిస్తుంటే కొలనే జరగవలసిన ఎన్నికల్ని వాయిదావేసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని అయనన్నారు. మొత్తం వేతనాలస్థాయిని నిర్ణయించడానికి ఒక ప్రత్యేక ట్రిబ్యూనల్‌ను నియమించాలన్నారు. పారిశ్రామిక శాంతి అవసరమేనని, అయితే,పదో ఒక సాకుతో కార్మికుల వేతనాల అభ్యర్థనను అణచివేయరాదని అయనన్నారు.

ఎ-హెచ్-టి-యు-సి-కి అనుబంధింపబడియున్న కార్మిక సంఘాలు రాజీ చర్చలలో పాల్గొనాలని ఆదేశింపబడింది. అయితే ఆ రాజీ చర్చలలో ప్రభుత్వం, ఫ్యాక్టరీ యజమానుల వైఖరినిబట్టి అవసరమయితేనే సమ్మె చేయడానికి కార్మికులుసిద్ధపడిఉండాలని అయనన్నారు.

మునిసిపల్, డ్రైనేజీ, వర్క్స్ వర్కర్స్ శాఖ, [illegible] పనిచేస్తున్న కార్మికులు ఎ-హెచ్-టి-యు-సి- సంఘాలు తమతమ మేనేజమెంట్లకు సెప్టెంబర్ 18 వ తేదీనుండి సమ్మెజరపడానికి నోటీసుయిచ్చినవి. అయితే ఆ తేదీనుండి సమ్మె ప్రారంభంకాదట.

ఈసమ్మెను జయప్రదంగా నిర్వహించే నిమిత్తం ఐక్యంగా పనిచేయడానికి పోలీసిస్టుల ఆధీనంలోగల మజ్‌దూర్ సంఘం కలసిరావడం లేదని మక్‌దూం అన్నారు. కార్మికులలో ఐక్యతను భంగం చేయడానికి మజ్‌దూర్ సంఘాధ్యక్షుడు శ్రీమహదేవ్ సింగ్ కాంక్షిడని అయనన్నారు

కొలంబో దేశాల రాయబారులతో నేటి నెహ్రూ సమావేశం

సూయజ్ సమస్య యిటీవలి పరిణామాలపై ఢిల్లీలో చర్చలు

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 14

ప్రధాని నెహ్రూ కొలంబో రాజ్యాల రాయబార ప్రతినిధులు రేపుకలుసుకగలరు. వీరుఇండోనేషియా లర్నాలచార్జిడిఅఫేర్స్ సిలోన్ పాకిస్థాన్‌ల హైకమీషనర్లు.

ఈ రాయబార ప్రతినిధులతో ప్రధాని సూయజ్ కాలువ వివాదపు ఇటీవల పరిణామాలగూర్చి భారత ప్రభుత్వ విధానాన్ని ప్రధానినెహ్రూ వివరించగలరని అప్పుడే కామన్స్ సభలో అంథోనీఈడెన్ చేసిన ప్రసంగపు పూర్తి అధికారపాఠం అందగలదని తెలుస్తున్నది.

కైరోకు నెహ్రూ ప్రయాణం?

కొలంబో, సెప్టెం 14: సిలోన్ ప్రధాని భండారు నాయకే, భారత ప్రధాని నెహ్రూలతో కలసి సూయజ్ కాలువవివాదంపై ఈజిప్టు ప్రెసిడెంటు నాసర్‌తో చర్చలు జరుపే నిమిత్తం త్వరలో కైరో వెడుతారని కొలంబో వార్తాపత్రికలు ప్రకటించినవి.

సెల్విన్ లాయిడ్ ఆహ్వానాలు

లండన్, సెప్టెం 14: బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ సూయజ్ కాలువ వినియోగదారుల సంస్థను ఏర్పాటు చేయడానికి జరిగే సమావేశంలో పాల్గొనవలసిందిగా కొన్ని దేశాలకు ఆహ్వానాలు పంపినట్లు పత్రికలనియింగా తెలుస్తున్నది- ఈసమావేశం వచ్చేవారం లండన్‌లో జరుగవచ్చు.

డల్లస్ ఆశాభావం

వాషింగ్టన్, సెప్టెం 12: అమెరికా విదేశాంగమంత్రి జాన్‌ఫాస్టర్ డల్లస్ నిన్న విలేకరుల గోష్ఠిలో వ్యవహరిస్తూ కాలువ వినియోగదార్ల సంస్థ నియమించిన పైలట్లు నడిపే నౌకలు కాలువద్వారా ప్రయాణించడానికి ఈజిప్టు వ్యతిరేకించదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

చివరిబిందువుగా మాత్రమే బలప్రయోగం సమంజసమని అంతకు ముందు యితరి పద్ధతులన్నీ ప్రయోగించబడాలని ఆయన అన్నారు.

యూనివర్సల్ సూయజ్ కాలువ కంపెనీ

న్యూయార్క్, సెప్టెం 14 యూనివర్సల్ సూయజ్ కాలువ కంపెనీ అక్టోబర్ 15 వ తేదీన న్యూయార్క్‌లో సూయజ్ కాలువ కంపెనీ షేర్‌హోల్డర్ల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నదని తెలుస్తున్నది.

యు. యన్. ప్రతినిధి వర్గాలకు లేఖ

న్యూయార్క్, సెప్టెం 14: ఐక్యరాజ్య సమితిలోని ఈజిప్టు ప్రతినిధి ఓమర్ లాత్ఫి ఐక్య రాజ్య సమితి ప్రతినిధి వర్గాలకు వ్రాసిన లేఖలో విదేశీ పైలట్లు ఉపసంహరణవలన సూయజ్ కాలువలో రవాణా లు తగ్గితే ఈజిప్టు బాధ్యత ఏమి ఉండదని తెలిపారు- ఈ కాలువ ద్వారా నౌకలు యథాప్రకారం ప్రయాణం చేయాలని ఈజిప్టు బాంధిస్తుందని అయనన్నారు-

ఈజిప్టు వైఖరి: నాసర్

కైరో, సెప్టెం 14. ఈజిప్టు ప్రెసిడెంట్ నాసర్ సూయజ్ సమస్యను ఐక్య రాజ్య సమితి ముందుంచడానికి ఈజిప్టు వ్యతిరేకించదన్నారు. సూయజ్ కాలువ నిర్వహణ త్వరలో 13 గురు పోలండ్ పైలట్లు వస్తున్నారని ఆయనన్నారు- ఇంతేకు ముందు కూడ ఈజిప్టు కాలువలో నౌకల స్వేచ్ఛా విహారానికి అవకాశాలు కల్పించినవి- సూయజ్ కాలువ కంపెనీని గత జూలై 26 వ తేదీనే జాతీయం చేసింది- కాలువపై అంతర్జాతీయ కంట్రోలును విధించాలనే ప్రయత్నాలు బలప్రయోగం, హింసావాదంపైనేఆధారపడిఉన్నవి- ఈజిప్టు తనపై తాను ఆధారపడుతూ నిజమైన అంతర్జాతీయ సహకారాన్ని కోరే దేశాల సహాయానికి ఆశిస్తుందని అయనన్నారు-

నేడే ప్యారిస్‌లో సమావేశం

లండన్, సెప్టెం 14. రేపు ప్యారిస్‌లో జరిగే పశ్చిమ ఐరోపాదేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ పాల్గొనడాన్ని నేడిక్కడ ప్రకటించబడింది.

నేపాల్-పాకిస్తాన్ రాయబార సంబంధాలు

యథాస్థానానికి తేబడగలవు

ఖట్మండూ, సెప్టెంబర్ 14

పాకిస్తాన్‌తో నేపాల్ ప్రభుత్వం తన సంబంధాల యథాస్థితికి తిరిగి వచ్చుటకు నిర్ణయించినది.

నేపాల్ పాకిస్తాన్ మిత్రత్వ సంఘ ప్రతినిధివర్గం ఒకటి నేపాల్ విదేశాంగ మంత్రి కి. పి. శర్మను కలసి ఉభయ దేశాలమధ్య రాయబార సంబంధాల పునరుద్ధరింపవలసిన అవసరాన్ని తెలిపారు. శ్రీ శర్మ తమ ప్రభుత్వం ఈ విషయమై ఆలోచిస్తూ ఉన్నదని త్వరలో నే రాయబార సంబంధాలు యథాస్థితికి తేబడగలవని అన్నారు.

ప్రభుత్వ ప్రతిపాదనకు లండన్ ఉభయసభల ఆమోదం

కార్మిక పక్షపు అభిశంసన తీర్మానానికి కామన్స్‌సభ తిరస్కృతి

లండన్, సెప్టెం 14

ఇక్కడ నిన్నరాత్రి కామన్స్ సభలో ప్రభుత్వం ప్రతిపాదించిన సూయజ్ కాలువ సమస్యపై అనుకూలంగా 319ఓట్లు రాగా, ప్రతికూలంగా 218 ఓట్లు లభించాయి.

ఇంతకు పూర్వం కార్మిక పక్షం సూయజ్ సమస్య చర్చకు వ్యతిరేకంగా ప్రతిపాదించిన విషయం 321, 250 ఓట్ల తేడాతో వీగిపోయింది.

కామన్స్ సభ సెలవుదినములలో సైతం సూయజ్ సమస్యను చర్చించడానికి పనిచేయాలని ప్రతిపక్ష కార్మికవర్గం ప్రతిపాదించిన అంశం 300,252 ఓట్లతేడాతో వీగిపోయింది. లార్డ్స్ సభకూడ సూయజ్ సమస్యపై ప్రభుత్వాభిప్రాయాన్ని బలపరిచింది. కార్మిక పార్టీ ప్రతిపాదించిన అభిశంసన తీర్మానమును లార్డ్స్ సభ తిరస్కరించింది.

బ్రిటిష్ ప్రభుత్వ చర్యలు శాంతిబద్ధమైనవట

కామన్స్ సభలో ప్రధాని ఈడెన్ ప్రకటన

లండన్, సెప్టెంబర్ 14

బ్రిటిష్ ప్రధాన మంత్రి సర్ ఆంథోనీ ఈడెన్ గతరాత్రి కామన్స్ సభలో ప్రభుత్వ పక్షం తరఫున ప్రతిపాదించిన సూయజ్ సమస్యపై అధికసంఖ్యాక వర్గ ఆమోదం లభించింది. అగ్రరాజ్యత్రయం ప్రతిపాదనలనుసరించి ఈజిప్టుతో సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం సంకల్పిస్తుందని సర్ ఆంథోనీ కామన్స్ సభలో వ్యక్తపరచారు. ఒక వేళ ఈజిప్టు అగ్రరాజ్యత్రయ ప్రతిపాదనలను తిరస్కరించిన యెడల యీ సమస్యను మిత్రరాజ్య సమితికి అప్పగించబడుతుందని శ్రీ ఆంథోనీ ఇంకా ఇలా ప్రస్తావించారు.

"ఇంతవరకూ బ్రిటిష్ ప్రభుత్వం సూయజ్ సమస్య పరిష్కార విషయంలో ఆదరించిన చర్యలన్నీ మిత్రరాజ్య సమితి పట్టానికి అనుగుణ్యంగానే ఉన్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం యీ సమస్యను శాంతియుతంగానే పరిష్కరించడానికి సాయ శక్తులా ప్రయత్నించగలదు- తత్ఫలితంగా విభేదమైనప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వ చర్యలు అన్యథా రూపొందగలవు- బ్రిటన్ ఈ సమస్య పరిణామాలను ఎప్పటికప్పుడు అమెరికాకు తెలియచేస్తూనేఉంది. బహుశా కొద్ది రోజులలో అగ్ర రాజ్యత్రయ ప్రతిపాదనలను అనులులో పెట్టుటకు వీలుండగల అంశాలను చర్చించడానికి మన ప్రభుత్వం అమెరికాతో సంప్రదించవచ్చు- సూయజ్ కాలువ కంపెనీలో ఉద్యోగులుగా ఉన్న బ్రిటిష్ పైలటులకు దేశీయ ప్రజలకు అభిరంగా గురి అవుతున్నారని వ్యాపార నావిక, పైలట్ ఉద్యోగుల సంఘం ద్వారా తెలియచేసుకున్నారని శ్రీ ఆంథోనీ ఉద్ఘాటించారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ హేగ్ గ్యాట్‌స్కెల్ ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ, సూయజ్ సమస్యపై మిత్రరాజ్య సమితి సూత్రాల కనుగుణ్యంగానే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విదేశాంగ మంత్రి ప్రస్తుత కామన్స్ సభలో వ్యక్తపరచాలని ఉద్ఘాటించారు. ప్రభుత్వం పైకొను ప్రతి చర్య శాంతి భద్రతలను కాపాడటానికి అనుకూలంగానే ఉండగలదని ప్రకటించాల్సి ఉంటుందని శ్రీ గ్యాట్స్ కేల్ అన్నారు.

కమ్యూనిస్టులతో పి.ఎస్.పి. పొత్తు

జాతీయ కార్యవర్గం ముఖ్యమైన నిర్ణయాలను గైకొనేవైనం

బొంబాయి, సెప్టెం 14

సెప్టెంబర్ 16వ తేదీనుండి బిదురోజులపాటు నగరంలో సమావేశం కానున్న ప్రజాసోషలిస్టుపార్టీజాతీయ కార్యక్రమం పార్టీవిధానం, కార్యక్రమాలవిషయమై కొన్నిముఖ్యమైన నిర్ణయాలను గైకొంటుందని తెలుస్తున్నది- రానున్న జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ మున్నగు వామపక్షాలతో ఐక్యప్రంటును నెలకొల్పే అవకాశం ఉన్నందున ఈసమావేశానికి చాల ప్రాధాన్యము ఉన్నది.

ఆ సమావేశం జనరల్ ఎన్నికలలో పార్టీవైఖరి, రానున్న ఆసియా సోషలిస్టు మహాసభకు ఏర్పాట్లు, రష్యాలోని మార్పులు మున్నగు అంశాల్ని పరిశీలిస్తుంది.

ఏకాదశి సభ

హైదరాబాద్, సెప్టెం 15

నేటి ముఖ్యాంశం మూడు గంటలకు నీలకంఠేశ్వరస్వామి శ్రీవైష్ణవక్రమ నిలయంలో పెరమూర్తి వాస్తవ్యులు నంకీర్తన శిరోమణి శ్రీ ఉ.వే. శ్రీమాన్ నీలకంఠాచార్యులవారి ఉపన్యాసము, సంకీర్తన, నృత్యములు జరుగును.

సమ్మె జరిగినా నీటి సరఫరా

ప్రజలకు ప్రభుత్వ హామీ

హైదరాబాదు, సెప్టెం 14

వాటర్ వర్క్స్ శాఖ కార్మికులు రేపటినుండి సమ్మెను ప్రారంభించినా ప్రజలకు మామూలు ప్రకారం నీటి సరఫరా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ప్రభుత్వం ఈవిషయమై ప్రత్యామ్నాయ యేర్పాట్లను చేస్తున్నదని ఒక పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది. అయినా 24 గంటల ఉపయోగానికి నీటి నిలవ చేసుకోవలసిందిగా ప్రజలను కోరబడినారు.



మా యొక్క సమస్త ఆయుర్వేద ఔషధములు పేటెంటు మందులు, గంధములు- సికింద్రాబాద్ జనరల్ బజార్ యందు గల మా బ్రాంచిలో లభింపగలవు.

నైజాము రాష్ట్రమందు ఏజన్సీలను కోరు వారు మాకువ్రాసినచో తగుసౌకర్యములతో అట్టి ఏర్పాట్లు చేయ గలము.

ఆదిమజాతి సేవాసంఘం

స్పెషల్ కమిటి సమావేశం

హైద్రాబాద్, సెప్టెం 13

గత ఆదివారంనాడు పాలకుంజిల్లాలో ముఖ్యమంత్రి రామకృష్ణారావు అధ్యక్షతన సమావేశమైన హైద్రాబాద్ ఆదిమజాతి సేవాసంఘం స్పెషల్‌కమిటీ భారత ప్రభుత్వం ఇచ్చిన రు. ఒక లక్ష గ్రాంటును ఉపయోగించుకొనే దిశగా ఆటవిక సంక్షేమ స్కీములను అమలుకై కొన్ని నిర్ణయాలు తీసుకొన్నది. ఈ సమావేశానికి హెచ్. సి. హెడా, కె. ఎ. గఫూర్, బాబూరావువర్మ, శ్రీ నాగయ్య, ఎఱ్ఱం సత్యనారాయణ, సి. శ్రీరాములుగారలు హాజరయినారు. అయిదు రాత్రి పాఠశాలలను అయిదు ప్రదేశములలో హాస్టళ్ళను నిర్మించుటకు నిర్ణయంతీసుకొనబడినది. గోండులు మరియు కోయలకై రెండు హౌసింగ్ కాలనీల ఏర్పరచేందుకు గూడా నిర్ణయం తీసుకొనబడినది. ఆసిఫాబాద్ మరియు మున్నూర్‌లో రెండు హాస్టళ్ళు తెరువబడగలవు.

తొలగించబడిన డ్రైవర్లు, కండక్టర్లు తిరిగి పనిలోనికి తీసుకోవాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, సెప్టెం 14

శ్రీయుతులు యం. రాంరెడ్డి, యం. యల్. ఎ. యం. బాచయ్య, యం- యల్- ఎ- కె. వెంకటేశం, యం-యల్-ఎ, సూకల నత్యనారాయణ మూర్తిగారలు ఈ దిగువ పత్రికా ప్రకటన చేయుచున్నారు.

కొంతకాలం క్రిందట పందలాది కండక్టర్లను, కొంతమంది డ్రైవర్లను వీరిపై ఏవో ఆరోపణలుచేసి పనినుండి తొలగించడం జరిగింది. అయితేవీరికి డిపార్టుమెంటు విచారణలో న్యాయం జరుగుటకు ఎట్టి అవకాశం లేకపోవటం, చూస్తే ప్రభుత్వ అధికారులు పక్షపాత వైఖరి నవలంబిస్తున్నారని స్పష్టమవుతున్నది. మహారాష్ట్రీడైన కాంగ్రెస్ మినిష్టరు యితర మహారాష్ట్ర అధికారులుచూపిన కలుషితత్వ విధానమే ప్రజాస్వామ్య విధానానికే గొడ్డలిపెట్టు. పందలమంది తెలుగు, మరియు ముస్లిమ్మీయ కండక్టర్ల కేసుల విచారణ నలభటంలో కనీసం రెండు నిముషాలు అయినా కండక్టర్ల మొరవినుటకు సహించని అధికారి వీరికి ఏమి న్యాయం కలుగచేస్తాడు? ముఖ్యంగా చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే యీ అధికారులు వారి ఆశ్రితులైన కొంతమంది కండక్టర్ల కేసులు ఎంత తీవ్రమైనవయినా పరే పునరాలోచించి ఏదోవిధంగా మరల వారిని పనిలోకి తీసుకోవటం.

యిండస్ట్రియల్ ట్రిబ్యూనల్‌లో కొంతమంది సస్పెండు చేయబడిన కండక్టర్లకు యీ సస్పెన్షను కాలానికి పూర్తి వేతనాలు చెల్లించాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కొంతమంది కోర్టుద్వారా న్యాయం పొందటానికి సమర్థతగలిగినకండక్టర్లుమాత్రం తిరిగి పనిలోకి తీసుకోబడ్డారు.

తొలగించబడిన కండక్టర్లు, డ్రైవర్లు వారిపై ఆరోపణలు ఎట్టివైనా శిక్షా క్రమం సస్పెన్షను, యీ సస్పెన్షను కాలం సంవత్సరాలు గడిచినందున యిదే తీర్పుగా యిన శిక్షఅయింది యీ సస్పెన్షను కాలంలో ఎంతోమంది కుటుంబపోషణ జరుపుకొనుటకు అసమర్థులై జీవయాత్ర జరుగక బిచ్చివారుగాను, భిక్షుకులుగాను, రిక్షాలాగేవారుగాను కయారవటంలో ఆశ్చర్యంలేదు.

యీ సందర్భంలో శ్రీ కె. వెంకటేశం, యం- యల్- ఎ- గారవనీయులైన ముఖ్యమంత్రిగారికి వ్రాసిన ఉత్తరంలో తొలగించబడిన కండక్టర్లపై పెట్టబడిన కేసులన్నీ నిష్పక్షపాతంగాను, సానుభూతితోను పునర్విచారణచేసి తిరిగి వీరినందరిని పనిలోకి తీసుకోవాలని యీ విధంగా చేయటంవల్ల దురదృష్ట వంతులైన యీ కండక్టర్లకు సరియైన న్యాయం కలుగచేసిన వారవుతారని యిందుకు ప్రభుత్వంపై నైతికంగా ఒత్తిడి తేవాలనే ఉద్దేశ్యంతో నిరాహార దీక్షకు పూనుకొంటానని తెలియచేశారు. యిందుకు యింత పట్టు ప్రభుత్వం నుండి సమాధానంలేనందున యీనెల 16 వ తేదీనుండి శ్రీ కె. వెంకటేశం నిరశన ప్రతాపికి పూనుకొంటున్నారు. మహోత్సుని విధానాలలో న్యాయం పొందటానికి ఆఖరి ఆయుధమైన యీ నిరశన వ్రతంకు గణ్యతరం లేనందున పూనుకోవలసి వస్తున్నది.

సర్వజిత్తు సం॥ భాద్రపదశు॥ విశాఖశ
రా. 1-59 ఉపా రా. 10-33
ఉ శే. వ 6-21 వ రా వ 3.1 మి
4-48 వ సర్వేషా 11 శ

దోషము

విస్మృతి దోషరహితమని చాల మంది భావింతురు. 'అరే, మరచినానే' అని లేలికగా అంటారు. ఇది గొప్ప తప్పు. ప్రాపంచికంగా నూ, పారమార్థికంగా నూ ఇది హానికరము.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3286
1956 సెప్టెంబర్ 15
శనివారము

హైద్రాబాదులో స్వాతంత్ర్యోద్యమము

సాధారణముగా హైద్రాబాదు రాష్ట్రములో స్వాతంత్ర్యోద్యమము యీ శతాబ్దాదియందే ప్రారంభమైనదని తలంచుట జరుగుచున్నది. కాని నిజము విచారించినచో యీ తలంపు సరియైనది కాదని తెలియుచున్నది. ఈ శతాబ్దాదిని ప్రారంభమైనది, శాంతియుతమై శాసనబద్ధమైన స్వాతంత్ర్యోద్యమ మాత్రమే. గడచినశతాబ్దములో సాయుధమైన విప్లవాలు అనేకము బయలుదేరియుండెను. విదేశ ప్రభుత్వమును తొలగించుటకై గట్టి ప్రయత్నాలు గావింపబడియుండెను. ఈ ప్రయత్నాలను గూర్చిన చరిత్రయే హైద్రాబాదు స్వాతంత్ర్యోద్యమ చరిత్ర.

గత శతాబ్దములో ఆంగ్ల పరిపాలనను హైద్రాబాదు ప్రజలు యెన్నడును సహింపలేదు. ఆంగ్ల ప్రభుత్వమును తొలగించుటకై రాష్ట్రమంతటను సాయుధ విప్లవాలు బయలుదేరియుండెను. రాష్ట్రేతర విప్లవ నాయకులతో రాష్ట్ర విప్లవ నాయకులు దగ్గరి సంబంధాలను పెట్టుకొని, 1857 సంవత్సరమున ప్రారంభమైన అఖిల భారత స్వాతంత్ర్యోద్యమములో మిక్కిలి సన్నిహితముగా పని జేసిరి. హైద్రాబాదు నగరములోనే యెన్నియో తిరుగుబాటులు బయలుదేరియుండెను. ఈ తిరుగుబాటులలో హిందువులు మరియు ముస్లింలు యెటువంటి మత విచక్షణ లేక ఒక ఆదర్శములో పాల్గొని ఆంగ్ల ప్రభుత్వమును తొలగించుటకై గట్టి ప్రయత్నాలు గావించియుండిరి నిజానికి హైద్రాబాదు రాష్ట్రములో ఆంగ్ల ప్రభుత్వమును ప్రజలు యెన్నడును ఆమోదించి యుండలేదు. అంతే గాదు, నిరంతరము ఆ ప్రభుత్వమునకు వ్యతిరేకముగా జిల్లాలయందును, రాజధానీ నగరమునందును అనేక విప్లవాలను లేవదీసియుండిరి. శాంతి అనునది యెన్నడును గత శతాబ్దమున హైద్రాబాదులో లేకపోయినది. 1857వ సంవత్సరము తరువాత సర్ సాలార్‌జంగ్ బహద్దర్ కృషివలన, హైద్రాబాదు రాష్ట్రమున సుస్థిర శాంతి నెలకొల్పబడినదని చెప్పుమాట సత్యము కాదని హైద్రాబాదు స్వాతంత్ర్యోద్యమ చరిత్ర తెలుపుచున్నది. రాజా మహిపత్ రాయ్, ముబారిజుద్దౌలా మొదలైన నాయకులు యీ విప్లవోద్యమాలను నడిపించిన దేశభక్తులు. అఖిల భారత వహాబీ ఉద్యమము యొక్క ప్రభావము హైద్రాబాదు లోని స్వాతంత్ర్యోద్యమము మీద కూడ బాగుగా పడినది. ఈ వివరాలన్నియును చరిత్రలో ఆధారములతోసహా కనుపించుచున్నవి. హైద్రాబాదు స్వాతంత్ర్యోద్యమము మూడు భాగాలుగా విభక్తమైనది. మొదటిది 1800 నుండి 1857 వరకు, రెండవది 1857 నుండి 1920 వరకు, మూడవ భాగము 1920 నుండి 1947 వరకు. ఇందులో మొదటి రెండు భాగాలలో సాయుధ విప్లవాలు ముఖ్యమైనవి. మూడవ భాగములో స్వాతంత్ర్యోద్యమము శాంతియుత పద్ధతుల ద్వారా శాసనబద్ధమైన ఉద్యమముగా రూపొందినది.

భారత దేశములో గడచిన నూట యేబది సంవత్సరాల కాలమునందు జరిగిన స్వాతంత్ర్యోద్యమముల వివరాలను సేకరించి చరిత్రను ప్రకటించు ప్రయత్నాలు జరుగుచున్నవి. ఈప్రయత్నాలలోని ఒక భాగముగా హైద్రాబాదులోని స్వాతంత్ర్యోద్యమ రచనకు ఒకరాష్ట్ర సంఘము నెలకొల్పబడినది. ఈ సంఘానికి అధ్యక్షులు హైద్రాబాదు శాసనసభ స్పీకర్ గారు మరియు కార్యదర్శి ప్రస్తుత విద్యాశాఖ కార్యదర్శి. ఈ సంఘమువారి పక్షాన 1800 నుండి 1857 వరకు గల స్వాతంత్ర్యోద్యమ చరిత్ర ఆంగ్లములో రెండు వందల ఇరువది పేజీల సంపుటముగా వెలువడినది. రెండవ భాగముయొక్క చరిత్ర అక్టోబర్ మొదటి వారములో వెలువడగలదని తెలియుచున్నది. ఈకృషికి మేము స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచనా సంఘము వారిని అభినందించుచున్నాము. ఈగ్రంథము యొక్క ప్రకటనతో, ఆంధ్రదేశమున దాగియున్న గొప్ప ఉద్యమముల చరిత్ర మరియు దేశభక్తులైన వీరుల కృషి లోకమునకు వెల్లడియగు అవకాశము కలిగినది. ఇదేవిధముగా కడమ రెండు భాగాల చరిత్ర కూడ నూతన రాష్ట్రాల నిర్మాణమునకు ముందే ప్రకటితము కాగలదని ఆశించుచున్నాము.

శ్రీ కె.ఎస్. వైద్య

హైద్రాబాద్, సెప్టెంబర్ 14

సెప్టెంబర్ 17, 18 తేదీలలో మద్రాస్‌లో జరుగనున్న స్వీకర్ల మహాసభలో పాల్గొనేందుకు హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ కాశీనాథరావు వైద్య గత రాత్రి రైలులో ప్రయాణమైనారు.

గిండి ఇంజనీరింగ్ కళాశాల

హైద్రాబాద్, సెప్టెం 14

ఇంజనీరింగ్ కళాశాల గిండి (మద్రాస్)లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులందు ఆంధ్ర హైద్రాబాద్ విద్యార్థులకై సభ్యులనుస్థిట్లు కేటాయింపబడినవి. ఈస్థిట్లు రెండుప్రాంతాలకు చెరినగం పంచబడినవి.

తెలంగాణలో జరిగిన సాహిత్య కృషి-2

[శ్రీ డి. రామలింగం]

హైద్రాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు 1943 మే 23 వ తేదీన స్థాపితమైనది. ప్రజలలో నిరక్షరాస్యతను నిర్మూలించి, మాతృభాష ద్వారా విద్యావ్యాప్తిని గావించి ఆంధ్రసంస్కృతి సారస్వతముల వికాసానికి కృషి చేసే ఉద్దేశంతో ఈ సంస్థ నెలకొల్పబడింది. పరిషత్తు ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశ, విశారద పరీక్షలను నిర్వహిస్తున్నది. దీనివలన రెండు పరీక్షలు హైద్రాబాదు ప్రభుత్వంచే పరిగణింపబడినవి. తూపుర్రాన్, ముంచర్యాల, ఆలంపూర్ లలో జరిగిన పరిషత్తువార్షికోత్సవాలు వేలకొలది ప్రజల నాకర్షించినాయి. ముఖ్యంగా రాధాకృష్ణ పండితునిచే ప్రారంభింపబడిన ఆలంపూరు సభలు చారిత్రకమైనవి. శ్రీపాద మొదలు శ్రీశ్రీ వరకు ప్రాచీనులు, నవ్యులు అంతా ఈ సభలలో పాల్గొన్నారు. పరిషత్తుకు తెలంగాణమంతటా శాఖలు కలవు. ప్రతి సంవత్సరం వందలకొలది విద్యార్థులు పరీక్షలకుకూర్చుంటున్నారు. వయోజన విద్యావ్యాప్తికి గ్రంథాలయోద్యమానికి కూడా ఈ సంస్థ సేవ చేస్తున్నది. వీరు ప్రకటించిన గ్రంథాలలో సురవరం ప్రతాపరెడ్డిగారి 'ఆంధ్రుల సాంఘికచరిత్ర' కృష్ణశ్రీ సంకలితమైన 'స్త్రీల రామాయణపు పాటలు', 'పల్లె పదాలు' అను గ్రంథాలు పేర్కొనదగినవి. సాంఘిక చరిత్రను భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఆంధ్ర భాషలో ప్రకటితమైన గ్రంథాలలో ఉత్తమమైనదిగా కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీవారు నిర్ణయించి గ్రంథకర్తకు 5000 రూపాయల బహుమతిచ్చారు. పరిషత్తుకు ప్రస్తుతం శ్రీ మూల నరోత్తమరెడ్డిగారధ్యక్షులుగను, పులిజాలహనుమంతరావుగారు కార్యదర్శిగాను వ్యవహరిస్తున్నారు.

పత్రికలు, మరికొన్ని సంస్థలు

విజ్ఞానవర్ధిని పరిషత్తు పోలీసు చర్యకుపూర్వమే స్థాపింపబడి వయోజన విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నది.

హైద్రాబాదునగరంలో ఇటీవలనే స్థాపింపబడిన నవ్యసాహితీ సమితి ఆధునిక రచయితలను ప్రోత్సహిస్తున్నది. శ్రీ పోతుకూచి సాంబశివరావుగారధ్యక్షులుగా, శ్రీ చేకురాజా నరసింహారావు కార్యదర్శిగా ఈసమితి కొంత కృషి సల్పింది. కదంబం, సుమాంజలి అను కథా సంపుటాలను, ప్రతిధ్వనులు, ఐదు ఏకాంకికలు అను నాటికా సంపుటాలను ఈసంస్థ ప్రచురించింది. ఈసమితిచే నాటికలపోటీ నిర్వహింపబడింది.

సికింద్రాబాదు రాజశ్రీ సాహిత్య కళాపీఠం కవిసమ్మేళనములద్వారా సాహిత్య సభల ద్వారా మంచి కృషి చేసింది.

సికింద్రాబాదు నవ్యకళాసమితి, విజయకళాసమితి ఇటుసాహిత్యానికీ, అటు నాటకరంగానికీ సేవచేశాయి.

ఆంధ్రోద్యమ వ్యాప్తికి సాహితీ వికాసానికి పత్రికలుచేసిన సేవగొప్పది. కీ. శే. మల్లుపీస్ వెంకటరామ నరసింహారావుగారి సంపాదకత్వాన వెలువడిన 'నీలగిరి పత్రిక' మొదట పేర్కొనదగినది. శ్రీనివాసశర్మగారి హితబోధిని, ఓద్దిరాజు సోదరులు స్థాపించిన 'తెనుగు పత్రిక', మొదటి పి. యస్. శర్మగారి సంపాదకత్వమున, తరువాత గడియారం రామకృష్ణశర్మ సంపాదకులుగా వెలువడిన 'సుజాత', గుండవరపు హనుమంతరావుగారి "ఆంధ్ర కేసరి" కీ. శే. బిదిరె కుమరం వీరభద్రశర్మగారి "విభూతి", చివుకులఅప్పయ్యశాస్త్రిగారి 'దివ్యవాణి', బి. యస్. శర్మగారి "ఆంధ్రవాణి" శాస్త్రూరి రామానుజస్వామిగారి 'సారథి', కీ. శే. అడవి బాపిరాజుగారి సంపాదకత్వాన వెలువడిన తెలుగు మీజాన్ దినపత్రిక, దేవులపల్లి రామానుజరావుగారి శోభ, అడ్లూరి అయోధ్యరామయ్యగారి భాగ్యనగర్ ఎంతో సేవ చేశాయి. సురవరం ప్రతాపరెడ్డిగారి సంపాదకత్వాన వెలువడిన గోలకొండ పత్రిక తెలంగాణమునకెంతో సేవ చేసినది. తెలంగాణాలో ఎందరో కవులు కలరని చూపడానికి ప్రతాపరెడ్డిగారు 'గోలకొండ కవుల సంచిక' అను విశేషాలజీ ప్రకటించి అనేక మంది కవులను వెలుగులోకి తెచ్చారు. ఇక్కడినుండి వెలువడిన మొట్టమొదటి కవితా సంకలనం భావాలతో నవ్వని పువ్వు, అజంతా సుందరి, జాగార్జున సాగరం మొదలగు కావ్యాలను రచించాడు. ఈ నలుగురూ కావ్యగానంలో తెలంగాణ అంతటికీ పరిచితులైనారు. వీరుగాక చక్కని రచనలు చేయునట్టి కవులు, కథకులు, నాటక కర్తలు, వ్యాసకర్తలు ఎందరో పాఠకులకు పరిచితులయ్యారు.

తెలంగాణ రచయితల సంఘం

తెలంగాణాలో సాహిత్యోద్యమాన్ని విస్తృత స్థాయిలోకపైకి నడిపించడానికి, యువ రచయితల రచనలను ప్రకటించి వారిలో సృజనాత్మక శక్తిని పెంపొందించే ఉద్దేశంతో 1951 సెప్టెంబరు 6 వ తేదీన తెలంగాణా రచయితల సంఘం స్థాపించబడింది శ్రీ దాశరథి ఈసంఘానికి మొదటి అధ్యక్షుడు. ప్రస్తుతం శ్రీ కాళోజీ నారాయణరావు అధ్యక్షులుగను, శ్రీ పి. నారాయణరెడ్డి కార్యదర్శిగను ఉన్నారు. తెలంగాణలోని అంతటా సంఘానికి శాఖలేర్పడ్డాయి. యువ రచయితలు సంఘ సభ్యులుగా చేరారు. విద్యార్థులు వసతి గృహాలలో, ప్రజా సంస్థల ప్రారంభోత్సవాల సందర్భాలలో, హిందీ భూదాన సమ్మేళనాలలో ఈసంఘ సభ్యులు కవి సమ్మేళనాలను నిర్వహించారు. వీటివల్ల సభా సదులు రంజింపబడటం అటుండనిచ్చి, మాతృభాషలో సరిగా మాట్లాడలేనివారుకూడ 'మీరు కవిత్వం చదవండి, మేం వింటాం' అనే స్థితి కొచ్చారు. తెలంగాణలో కవి సమ్మేళనాలు బాడుక బడిపోయాయి. సంఘ సభ్యులలో అధునికులు, ప్రాచీనులూఉన్నారు. కనుకనే ఈ సంఘం సమన్వయ దృక్పథంగలిగి ఉన్నది. ఒకవైపు ప్రబంధ పద్య గద్య గోష్ఠులు మరొకవైపు అభ్యుదయ సాహిత్య గోష్ఠులను సంఘం జరిపింది. రవీంద్రుడు, గురజాడ, పరిశావరెడ్డి, మొదలగు సాహితీవరుల వర్ధంతులను జరిపింది. నూతన గ్రంథావిష్కరణలు చేయబడినవి. నగరమునకువచ్చు తెలుగు రచయితలకు కవులకు స్వాగత మేర్పాటుచేసి, స్థానిక రచయితలను వారికి పరిచయం చేయడం జరుపబడుతుంది. షష్టిపూర్తి, ఉత్సవాలు జరుపబడినవి. ఫజల్ అలీ కమీషనుకు తెలుగు మాట్లాడు ప్రజలు నివసించే ప్రాంతమంతా ఏక రాష్ట్ర పరిశీలనకింద రావాలని సంఘం విజ్ఞప్తిని సమర్పించుకొన్నది. 'ఉస్మానియా ఘంటలు' అను అఖిలాంధ్ర కవుల వింధాలజీని సమకూర్చింది. నేదునూరి గంగాధరం వంటి" జానపద సాహిత్య సేకరణ కర్తలను సన్మానించి వారు సేకరించిన కొన్ని గేయాలను పుస్తకరూపంలో ప్రచురించడానికి సహాయపడింది. సంఘ ప్రచురణలలో మహాంధ్రోదయం, నాగార్జున సాగరం, శూలపల్లి, పెన్నటిపాట, మహాబోధి, ఉపహారం తెలుగు వీరులు ముఖ్యమైనవి. చిన్నా పెద్దా కవులను పండితులను సన్మానించినది. విద్యార్థుల కవితా రచన పోటీ నిర్వహించినది. సంఘం మొదటి వార్షికోత్సవాలను చూచిన పెద్దలు తెలంగాణాలో సాహిత్య చైతన్యం కనిపిస్తున్నందుకు ఆనందించారు. సంఘసభ్యులు శ్రీ బి. రామరాజాగారు జానపద సాహిత్యంలో ఇటీవలనే డాక్టరేట్ పట్టాపొందారు. వీరి పరిశోధక వ్యాసం ప్రకటింపబడవలసియున్నది. మరొక సభ్యుడు శ్రీ పల్లా దుర్గయ్యగారు, అక్షర సంఖ్యా క్రమబద్ధమైన సంఘటువును తయారు చేస్తున్నారు. మను చరిత్రను గూర్చి పరిశోధన చేస్తున్నారు. సంఘ కార్యాలయం భారత సాహిత్య అకాడమీతోను, ఇతర సంస్థలతోను సహకరించి పని చేస్తున్నది. ఇప్పుడు ద్వితీయ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. ఈ విధంగా సకలాంధ్ర దేశం ఏకం కావలసే సమయం సమీపిస్తున్న సందర్భంలో తెలంగాణా సాహిత్యికంగా వెనుకబడి లేదు. మను ఉజ్జీగానే ఉంది అని అనిపించుకో గలుగుతున్నది. ఈ సన్నివేశాన్ని సాధించడంలో ఇతర సంస్థలతోబాటు తెలంగాణా రచయితల సంఘం వహించిన పాత్ర ఉజ్జ్వలమైనది.

సహకార పాలిక్లినిక్

హైద్రాబాదు, సెప్టెంబర్ 14

కేంద్ర డిప్యూటీఆరోగ్యమంత్రిణి శ్రీమతి ఎమ్ చంద్రశేఖర్ సెప్టెంబర్ 15 వ తేదీన నిజాం కాలేజీలో సహకార పాలిక్లినిక్‌కు శంకుస్థాపన చేయగలరు. ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ఈ శంకుస్థాపన సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

సచివాలయం క్వార్టర్లు కార్మికులకు అలాట్ చేయాలి

ముఖ్యమంత్రివద్దకువెళ్లిన కార్మికనాయకుల అభ్యర్థన

హైద్రాబాద్, సెప్టెంబరు 14

హైద్రాబాద్ మాజీ కార్మికమంత్రి బి- బి- రాజు, రాష్ట్ర బి- ఎన్- టి యు- సి- అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు అంజయ్య, అప్పర్ గారలు 12వ తేదీన ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారిని పాలకుంజిల్లాలో కలసి 17వ తేదీనుండి మజ్దూర్ సంఘం, ఎ- హెచ్- టి- యు- సి- ప్రారంభింప ఉద్దేశిస్తున్న కార్మిక సమ్మెనుగూర్చి చర్చించారు.

ముఖ్యమంత్రి ఈప్రతినిధివర్గానికి పైదేశాలు మరియు పబ్లిక్ విభాగాలలోని కార్మికుల వేతనాల పరిశీలించుటకు ప్రభుత్వం త్వరలోనే ఒక పే బోర్డ్ ఎక్స్‌పర్టు కమిటీని నియమించగలదని, కార్మికుల డిమాండ్లు ప్రభుత్వం సంప్రదింపులద్వారా పరిష్కారానికి సమీపించినదని తెలిపారు.

ముఖ్యమంత్రి కార్మికులడిమాండ్లపట్ల సానుభూతిని ప్రకటించారు. ప్రభుత్వం ఒక పే బోర్డు వీరి వేతనాల హెచ్చించుట న్యాయమనిపలికి అందుకు నిర్ణయించినా ఆ నిర్ణయాన్ని అమలుపరచుటకు వీలుపడదని ప్రభుత్వ బడ్జెటు ఈ సంవత్సరం అక్టోబర్ వరకే తయారు చేయబడినదని సూచించారు- రాష్ట్రం త్వరలో మూడు భాషా ప్రాంతాలుగా విభజింపబడుతున్నది- అందువల్ల ప్రభుత్వముందు ఇంతకన్నా ప్రధానమైన సమస్యలున్నాయి- ఈ సందర్భంలో కార్మికులు సమ్మెను తలపెట్టడం వల్ల ఎన్నో అసౌకర్యాలుపొడనూపగలవు- రాష్ట్ర పేర ప్రఖ్యాతులకు గూడా భంగం వాటిల్లగలదు-

ముఖ్యమంత్రి బి-ఎన్-టి-యు-సి-నాయకులు మజ్దూర్ సంఘం మరియు ఎ- హెచ్- టి- యు- సి- నాయకులతో మాట్లాడి తమసుహృద్భావాన్ని వినియోగించి సమ్మె జరుగకుండా ఉండునటుల చూడాలని కోరారు-

ఈ నాయకులు సచివాలయ కార్మికులకు అలాట్ చేయాలని అవి వారికొరకే నిర్మింపబడినాయని వాటిని ఆంధ్రనుండి వచ్చేవారికి అలాట్ చేయరాదని కోరారు.

ముఖ్యమంత్రి) ఆంధ్రనుండివచ్చు ఉద్యోగులకు ఆ ఇండ్లు కాకాలి కంగానే ఇవ్వబడుతాయని వారికి వేరేవిధాలు చేయబడినతర్వాత అవి ఖాళీ చేయబడి కార్మికులకే ఇవ్వబడగలవని తెలిపారు- శ్రీ అంజయ్య కార్మికులకు కనీసం ఈ ఇండ్లలో రెండువందలైనా అలాట్ చేయాలని కోరగా ముఖ్యమంత్రి 15 వ తేదీన ఆంధ్రదేశాన్ని పరిశీలించి చూడగలనని వాగ్దానం చేశారు-

ప్రభుత్వంపై శ్రీ అట్లీ విమర్శ

లండన్, సెప్టెం 14

బ్రిటిష్ కార్మికపార్టీ మాజీ ప్రధాన మంత్రి శ్రీ లార్డు అట్లీ సూయజ్ సమస్యపై ప్రభుత్వ వైఖరిని లార్డ్సుసభలో నిశితంగా విమర్శించారు. ప్రభుత్వం యీ నాడు సూయజ్ సమస్యపై అవలంబిస్తున్న సంధానిర్లక్షణంగా ఉందని శ్రీ అట్లీ వాక్రుచ్చారు. శ్రీ అట్లీ ఇంకా ఇలా వ్యక్తపరచారు.

'మిత్రరాజ్య సమితి ఆమోదం లేకుండా బ్రిటిష్ ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయసూత్రాలను ధిక్కరించి యుద్ధానికి రంకెవేయడం పొడిగాదు. సూయజ్ సమస్యను ప్రస్తుతం మిత్రరాజ్యసమితిలో చర్చకు పెట్టి తాదంచడంవల్ల యుద్ధమేఘాలు పటాపంచలై పోతాయనడానికి వీలులేదు కాని ప్రస్తుత క్లిష్ట సమస్య మాత్రం తొలగిపోతుందని ఉద్ఘాటించారు. పైపెచ్చులోఉన్న ప్రధాని ప్రభుత్వ వైఖరులనుగూర్చి ప్రస్తావిస్తూ, మధ్య ప్రాచ్యంలో పాశ్చాత్యప్రభుత్వాల ప్రాబల్యం క్షీణించడానికి సైన్యాలను పంపించడంద్వారా ప్రత్యక్షంగా దోహదం చేయడం శోచనీయం. ఈ నాడు మనకు పశ్చాత్తాపంలో ఒక్క మిత్రరాజ్యాలుకూడా లేదంటే విశ్వసించరని వాపోయారని శ్రీ అట్లీ వర్ణిస్తూవించారు.

శబ్దవేగాన్ని మించిన వాయువేగం

కొలంబస్, సెప్టెం 14

శబ్దవేగాన్ని మించిన వేగంతో గాలి ప్రయాణం చేయగల సారంగాన్ని ఓహియో విశ్వకళా పరిషత్తు ఇంజనీరులు నిర్మిస్తున్నారు. ఈ సారంగంలో వేడిచేయబడిన గాలి గంటకు 3700 మైళ్ళ వేగంతో వీయగలదు. విశ్వాంతరాళంలోని ప్రయాణంచేసే విషయంలో అత్యంత అవరోధంగావున్న వేడిని అధిగమించడానికి ఇటీవలేప్రవేశపెట్టబడిన కార్మికులు వేగంతో (శబ్దానికి ఐదు రెట్లకు పైగా వేగంతో) ప్రయాణం చేసేటప్పుడు ఉత్పత్తిఅయే ఒరిపిడి ఈ గాలి లోలోనికి కరిగిపోయేటట్లు చేయడానికి వీలు. శబ్ద వేగంతో ప్రయాణం చేసి ఎదుర్కొనవలసివచ్చే పరిస్థితులకు తట్టుకొనడానికి ఈ సారంగంవల్ల ఇంజనీరులకు సాధ్యపడగలదు.

తెలంగాణలో పూజ్యవినోబా జయంతి

హైదరాబాద్, సెప్టెం 14

తెలంగాణా వాడవాడలా ఆచార్య వినోబాభావే జయంతి జరుపబడుచున్నది. జయంతి ఉత్సవము పదయాత్రద్వారా భూసేకరణ జేసి భూదానోద్యమ విజయానికి కృషిచేయడం ద్వారా జరుపబడుచున్నది.

నల్లగొండ జిల్లాలో శ్రీయుతులు గామోజు మాణిక్యరావు, నర్సింహారావు, భద్రదేవ్, యం. నారాయణరెడ్డి, కంచనపల్లి వెంకటరాంరావు, రామకృష్ణారెడ్డిగార్లు పదయాత్రి సాగించుచున్నారు. ప్రథమ దినమున 21 ఎకరములభూమి లభించింది.

మహబూబ్ నగరంజిల్లా మక్తల్ తాలూకాలో బారంరోజులు పదయాత్ర జరుపబడింది. శ్రీ కందెనర్సింహస్వామి, కృష్ణమూర్తి, జి. పి. స్వామి, జనార్దన నాయక్, శెట్టి రామయ్య, నారాయణాచారి, కిషన్‌జీ చౌదరి, రామచంద్రచౌదరిగార్లుపాల్గొనిరి. 66 ఎకరాల 13 గుంటల భూమిని 4 ఎకరాల ఏడు గుంటల తరిదానంగా లభ్యమైంది.

కోవిడ్ పట్టానికి ప్రభుత్వామోదం

హైద్రాబాదు, సెప్టెంబర్ 14

వార్ధా రాష్ట్ర భాషా హిందీ ప్రచార సమితి ద్వారా జరుపబడిన కోవిద పరీక్ష పట్టాలకు రాష్ట్ర ప్రభుత్వ దేశీయ మంత్రాంగం పరిణతి చినట్లు ప్రకటన ద్వారా తెలియజేయబడిందని అధికార రీత్యా తెలియవచ్చింది.

యో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

ఆదివారం, సెప్టెంబరు 16

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 (తె-వా); 7-15 కార్యక్రమ వివరణ కర్ణాటక సంగీత పాఠం 7-30 గీతావళి 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 వసంతరావ్ తుల్జాపూర్‌కర్: భజన్ (హిందీ) 8-55 ప్రగతినివేదిక 9-00 ఆహో బహ్నో- పిల్లల కార్యక్రమము (హిందీ,ఉర్దూ) 9-45 బాలవిహారం మహానంకల్పం నాటికరచన: కె.ఎల్. నరసింహారావు స్వాతంత్ర్య సమర యోధులు: గేరిబాల్డీ వనంగముబ్బంద గానము అక్కన్న కణుర్లు చిట్టిమర దలు, పొట్టిబావ (రి) మీకథలా, ఉత్తరాలు 10-30 వి-ఎన్- లక్ష్మీ నారాయణ్: శ్యామశాస్త్రి కృతులు 11-00 దిలావర్ ఖాన్: తబ్లా కైదా తీన్‌తాల్ 11.15 అబ్దుల్‌కరీమ్: ఖుబల్ 11-30 నేటి వినోదకార్యక్రమము 12-10 ప్రసారసమాప్తి

మ॥ 12 30 ఫిల్మ్‌గాన (రి) 12-50 మ-వా, 1-00 ఖయాల్ తుద్ధ సారంగ్ విలంబిత్ (ఏక్‌తాల్) దృత్ (తీన్‌తాల్) 1-30 గీతమంజరి (రి) 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి

సా॥ 5-30 వసంతరావ్ తుల్జాపూర్‌కర్: భజన్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హి-డి- కటికర్: ఖయాల్ శుద్ధసారంగ్ విలంబిత్ (ఏక్‌తాల్) దృత్ (తీన్‌తాల్) 6-00 మరాటీలో కార్యక్రమము 6-30 గ్రామసీమప్రణాళికప్రగతి బుర్రకథ 7-00 తె-వా, 7-15 గ్రామసీమగీతావళి 7-30 బింజమూరి వరదరాజయ్యంగార్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి గ్రాండ్‌టాంక్ ఎక్సు ప్రెస్‌లో కవి స్వాగతమ్ (మద్రాసు నుండిరికార్డు) 9-45 అమీర్ సుల్తాన్ భజ్: భుజ్ 10-00 దిలావర్ ఖాన్: తబ్లా కైదా, రేలా (ఏక్ తాల్) 10-5 హి-డి-కటికర్: ఖయాల్ శ్యామ్‌కల్యాణ్ విలంబిత్ (ఏక్ తాల్) 10-30 ప్రసారసమాప్తి.

ఆంధ్ర ఉద్యోగుల జీతాలు

మంత్రి వెంకట్రావుగారి అభిప్రాయం

కర్నూలు, సెప్టెంబరు 13

తెలంగాణా - ఆంధ్రవిలీనీకరణానంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల జీతాల పునర్విచారణ తప్పనిసరి కాగలదని ఆంధ్ర ప్రభుత్వ ప్లానింగ్ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్న రాష్ట్ర ప్రజారోగ్యశాఖోద్యోగుల సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలిపారు.

ప్రస్తుతం హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగుల జీతాల స్కేళ్ళు యథాతథంగా అమలు జరిపితే మాత్రం రాష్ట్ర బడ్జెటులోటు మరింత వృద్ధికాగలదనకూడా ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం 22 కోట్లు ఉంటే అందులో 13 కోట్లు అంటే దాదాపు 60 శాతం ఉద్యోగుల జీతాలకే ఖర్చవుతున్నట్లాయన చెల్లడిస్తూ ఉద్యోగుల జీతాల హెచ్చింపు జరగాలంటే రాష్ట్రార్థిక స్థితి ఏ మాత్రమైన పెరిగిన తర్వాతనే సాధ్యమని కళా వెంకట్రావు గారన్నారు.

కాలువ వినియోగదార్ల సంస్థ

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

పారిస్, సెప్టెం 14

అగ్రరాజ్యత్రయం సూయజ్ సమస్య పరిష్కారానికి ప్రతిపాదించిన సూచనను ఈజిప్టు అంగీకరించకపోతే 1888 ఒడంబడికను ధిక్కరించినట్లు కాగలదనీ అప్పుడు తరు హక్కులకు గ్యారంటీని పొందుకొనేందుకు ఐక్యరాజ్యసమితి ద్వారాగాని ఇతర త్రోవగాని ఆ ఒడంబడిక రాజ్యాలు ఏ చర్యలుగాని తీసుకొనే స్వాతంత్ర్యం కలిగిఉన్నట్లేనని ఫ్రెంచి ప్రధానిగే మోలేట్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

కాలువ వినియోగదారుల సంస్థ ఏర్పాటుకు కల్నల్ నాసిర్ ఆమోదించకపోతే మేమనుకొన్న పరిస్థితి ముంచుకు వచ్చినట్లేనని ఆక్షేపన్నాడు. ప్రస్తుతం ఒక తాత్కాలిక వ్యవస్థగా ఏర్పాటు కాబోయే సూయజ్ వినియోగదారుల సంస్థపని త్వరలోనే ప్రారంభమై అన్ని రాజ్యాలూ సభ్యత్వానికాహ్వానింపబడుతాయని మోలెట్ చెప్పాడు. ఈసంస్థ ఏర్పాటుకు ఛార్టరు అప్పుడే తయారైందికాబట్టి సరో సూయజ్ సమావేశం జరిపే అవకాశమేలేదని ఫ్రెంచి ప్రధాని అన్నాడు.

సూయజ్ వినియోగదారులసంస్థ అవసరమైన ఉద్యోగులను చేర్చుకుంటుంది.

హకీం వనమాల నారాయణదాసు 75 వ జన్మదినోత్సవం

హైదరాబాదు, సెప్టెంబర్ 14

1956 అక్టోబరు 10 బుధవారము సాయంత్రము 7 గంటల నుండి కింగ్ కోఠిరోడ్ నారాయణ విలాస్ ఆయుర్వేద యూనియన్ కార్యాలయమునందు ఆయుర్వేదోద్ధారకులగు శ్రీ హకీం నారాయణదాసుగారి 75 వ జన్మదినోత్సవము హైదరాబాద్, సికింద్రాబాద్ ఆయుర్వేద యూనియన్ సభ్యుల పక్షమున జరుపబడును.

ఇదే సందర్భమున యూనియనుల ఆరవ వార్షికోత్సవములు గూడ జరుపుటకు ఏర్పాటు చేయనైనది.

కార్యక్రమము:- 10 - 10 - 56 సాయంకాలము 4 గం నుండి 7 గంటల వరకు యూనియన్ వార్షికోత్సవము 7 గం నుండి 8 గం వరకు జన్మదినోత్సవము 8 గం నుండి 9 30 వరకు భోజనం 10 గంటలకు సంగీత సభ.

డిప్యూటీ సెటిల్‌మెంట్ కమిషనర్లు

హైదరాబాద్, సెప్టెం 14

మరాట్వాడా మరియు కర్నాటకప్రాంత డిప్యూటీ సెటిల్‌మెంట్ కమీషనర్ల ఆఫీసులు ఇప్పటి వరకు హైదరాబాద్ నగరంలోనే ఉండెను. ఇవి త్వరకు అలాట్ చేయబడిన స్థానాలతో ఔరంగాబాద్ గుల్బర్గాలకు మార్చబడవలెనని ఆదేశింపబడినవి.

ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార చరిత్ర

విజయవాడ, సెప్టెంబర్ 14

ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సంఘపక్షమున పైచరిత్రను ప్రకటింపదలచి సుమారొక సంవత్సరకాలము నుండి అనేకమంది ప్రచారకులనుండియు, హిందీ సంస్థల నుండియు ఫోటోలతో సహా వివరములు సేకరించి యున్నాము. వారందరకు మేము కృతజ్ఞులము. ఇంకను కొన్ని హిందీ సంస్థలను, కొందరు ప్రముఖ ప్రచారకులను, నాయకులను, తమ వివరములు పంపవలసి యున్నారు. అట్టి వారిని ఈ నెలాఖరులోగా తమ తమ వివరములను పంపవలసినదిగా వేడుకొనుచున్నాము.

ఈ చరిత్ర రాయల్ సైజులో సుమారు అయిదువందల పేజీల పుస్తకము కాగలదు. హిందీ ప్రేమీ మండలులు, ప్రచారక మండలులు, హిందీ విద్యాలయములు తమ తమ సంస్థల వివరములతో పాటు ఫోటోలుగూడ పంప వలసినదిగా కోరుచున్నాము. ఈ నెలాఖరు లోగా పూర్తి వివరములు సేకరించి అక్టోబరు నెలనుండి ముద్రణ ప్రారంభింప నిర్ణయించినాము. గాన హిందీ ప్రచారకులు, అభిమానులు వెంటనే వివరములు పంపి శీఘ్ర ప్రచురణకు తోడ్పడవలెనని కోరుచున్నారు.

బిహార్‌లో సోషలిస్టుల సత్యాగ్రహం

ఇప్పటివరకు 700 మంది అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 14

బిహార్‌లో ప్రారంభింపబడిన భాషాసోల్లాసమన ఉద్యమంలో పి.పి.జి. రాజు, లోకనాథ్‌జోషిగారలతోసహా దాదాపు 700 మంది సత్యాగ్రహులు ఇప్పటికి అరెస్టయినారు.

సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బిపిన్‌పాల్‌దాస్ ఒక ప్రకటనలో సత్యాగ్రహులను ప్రభుత్వం నానా బాధల పెట్టుకుండటాన్ని విమర్శించారు. సోషలిస్టుపార్టీ ఇంతమాత్రాన వెనుదీయబోదని అన్ని అన్యాయాలను దోపిడులను పీడననుతుదిమట్టించుటకు ప్రజాఉద్యమాన్ని ఇంకా బలపత్తరం చేయగలదని పేర్కొన్నారువీరు-

ఉక్కుకర్మాగారాలు

1956 వరకు రు.5.68కోట్లఖర్చు

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 14

కేంద్ర ప్రభుత్వ ఉక్కు ఇనుము శాఖలమంత్రి టి. జి. కృష్ణమాచారి శ్రీభంజ్ వేసిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ 1956మార్చి వరకు రోర్‌కేలా,భిలాయి, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలపై రు. 5.68 కోట్లుఖర్చు చేయబడినదని తెలిపారు.

మార్చి1961వరకు ఈఉక్కుకర్మాగారాలపై ఎంత డబ్బు ఖర్చుచేయబడగలదుఅని ప్రశ్నింపగా ఇప్పుడే ఖచ్చితంగా వివరాలఇవ్వడంసాధ్యం కాదని అయినా రు. 425 కోట్లు వీనిపై ఖర్చుచేయబడవచ్చునని అన్నారు కృష్ణమాచారిగారు-

రాకెట్ సూత్రంపై పనిచేసే మోటారుకారు

మాస్కో, సెప్టెంబరు 14

వందేలలో వాడదగినదై రాకెట్ సూత్రంమీద ఒక కొత్తజట్ ప్రొపల్షన్ కారు గోర్కీ-ఆటోమోబైల్ ఫ్యాక్టరీలో నిర్మింపబడింది. దీనిటర్బో-జట్ ఇంజనుచక్రాలకు కలిపి లేదు. ఈకారులో మామూలు మోటారుగాని, గేరుబాక్సుగాని లేదు. ఈకారు గంటకు 300 కిలోమీటర్ల వేగంతో (సుమారు 187 మైళ్ళు) పోగలదు.

ఇండియా టెక్స్‌టైల్ ఎగుమతులు

జపాన్ పోటీవల్ల దెబ్బతింటున్నవని వివరణ

కొత్తఢిల్లీ, సెప్టెంబరు 14

జపాన్ టెక్స్‌టైల్ సరుకుల పోటీవల్ల మనదేశపు టెక్స్‌టైల్ ఉత్పత్తుల ఎగుమతులు విదేశాలలో దెబ్బతిన్నవని రాజ్యసభలో వాణిజ్యమంత్రి తెలిపారు-

ఆసియా, పశ్చిమ ఆఫ్రికా,ఆస్ట్రేలియా మార్కెట్లలో జపాన్ పోటీ మనకుగలదు. ఆదేశాల వివరాలు బర్మా, సీలాన్, హాంకాంగ్,ఇండోనీషియా, ఇరాక్, ఇరాన్,మలయా పాకిస్థాన్, ఫిలిప్పైన్స్, సిరియా, బ్రిటిష్ వెస్టు ఆఫ్రికా, కెనడా, ఆస్ట్రేలియా, నయాం.

తెలుసుకోండి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

1. దేశంలో 1955 లో మరణ సంఖ్యల కింద 1,44,69,684 రూపాయలు వసూలుఅయింది.

2. 1955-56లో దేశంలోసుమారు 101,800 రేడియోలు ఉత్పత్తిచేయబడ్డాయి.

3. బొంబాయి, హైదరాబాదు, పెప్సూ, మధ్యభారత్, త్రిపురాలలో రోడ్ల అభివృద్ధి నిమిత్తంకేంద్రప్రభుత్వం 15.24 లక్షల రూ. మంజూరు చేసింది.

4. 1955 లో ఇండియాలో 15 లక్షల రూ.ఖరీదు చేసే రైలుదీపాల డైనమోలు ఉత్పత్తిచేయబడ్డాయి.

5. స్వదేశీయ ప్రణాళిక కింద దేశములో 15 క్షయవ్యాధిశిక్షణ కేంద్రాలను నెలకొల్పే నిమిత్తం కేంద్రప్రభుత్వం తగు ధనసహాయం చేస్తుంది.

ఎన్నికలలో మహాగుజరాత్ సమితిపోటీ

శ్రీ ఎ. కె. గోపాలన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14

అహమదాబాద్ నుండి ఇక్కడికి వచ్చిన ఎ. కె. గోపాలన్ మహాగుజరాత్ సమితివారే జనరల్ ఎన్నికలలో ప్రత్యేక గుజరాత్ రాష్ట్ర సమస్యపై పోటీచేయగలదని పత్రికా ప్రతినిధులకు తెలిపారు. మహాగుజరాత్ సమితి గుజరాత్ రాష్ట్ర సాధనకు కృషిచేసే అన్నివక్షాలతో ఏర్పరచబడినది. వచ్చే జనరల్ ఎన్నికలలో ఇది ఎక్కువస్థానాలు గెలుచుకొనగలదన్న విశ్వాసాన్ని ఈతను కనబరచాడు.

కొత్త రాష్ట్రాలు ఏర్పరచబడే నవంబర్ ఒకటవ తేదీన మహాగుజరాత్ సంయుక్త మహారాష్ట్ర సమితులు హర్తాళ్లు ప్రదర్శనల గుజరాత్ మహారాష్ట్రములలో ఏర్పరచగలవని గోపాలన్ ప్రకటించారు.

శ్రీగోపాలన్ ఇంకా ఇలాతెలిపారు:

మహాగుజరాత్ సమితి ఇప్పుడు తాలూకా మరియు గ్రామసభల ఏర్పరుస్తున్నది. ఎన్నికలలో జిల్లాస్థాయిలోనూడా సభల జరుపగలదు. మహాగుజరాత్ ఉద్యమానికి రోజురోజుకూ ప్రజలలో ప్రాచుర్యం అధికమవుతున్నది. పార్లమెంటులోకి యు పి బిహార్ సభ్యులు విస్తృతి బొంబాయి రాష్ట్రానికి సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించడం ప్రభుత్వం అందుకు అనుకూలంగా నిర్ణయాన్ని తీసుకొనడం ప్రజలకు తీవ్రవ్యాఘాతాన్ని కలిగించినది. ఆప్రాంత ప్రజలసంప్రదించకుండా ఇట్టి నిర్ణయాల తీసుకొనడం ప్రజాప్రభుత్వాలకు తగదు.

ద్విభాషా బొంబాయి రాష్ట్ర వ్యతిరేక ఉద్యమంలో విద్యార్థులు ప్రముఖ పాత్రవహించారు. కాని ఇప్పుడు ఈఉద్యమం సంస్థలుమరియు వివిధ ట్రేడ్ యూనియన్లచేతుల్లో ఉన్నది. కార్మికులు ఈఉద్యమంలో ఎక్కువగా పాల్గొనక పోవడానికి గల కారణంవారు గుజరాతీయులు కాకపోవడమే.

సాలార్ జంగ్ మ్యూజియంలో పిల్లల విభాగం

హైదరాబాద్, సెప్టెంబర్ 14

సెప్టెంబర్ 15 వ తేదీనుండి సాలార్ జంగ్ మ్యూజియంలోపిల్లల విభాగం ఏర్పరచబడుతుంది. ఈవిభాగం ఈ మ్యూజియంలో గల నూర్ మహల్‌లో ఏర్పరచబడుతుంది. ఇందు సాలార్ జంగ్ సేకరించిన పిల్లల ఆటవస్తువులు, బొమ్మలు ఉంచబడుతవి. ఈనెల 15 వ తేదీనుండి ప్రజలు పిల్లల విభాగాన్ని చూడవచ్చును.

సూయజ్ కాలువ పైలెట్లు

ఈజిప్టు ప్రభుత్వం ఎవరినీ బలవంతంగా ఉంచడం లేదని స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 14

సూయజ్ కాలువలో పనిచేసే విదేశీ పైలెట్లు తమ దేశాలకు వెళ్ళిపోదలచిన వారిని నిర్బంధంగా ఈజిప్టు ప్రభుత్వం ఉంచబోదని కైరో రేడియో గతరాత్రి స్పష్టీకరించినది. బ్రిటిష్ ప్రధాని ఆంథోని ఈడెన్ ఈజిప్టు బలవంతంగా ఈ పైలెట్లు ఉంచ దలుస్తున్నదని చేసిన ఆరోపణ సత్యదూరమైనదని ఈ రేడియో వ్యాఖ్యాత తెలిపారు.

"సూయజ్ సమస్య లేదిరింపులు లేక బలప్రయోగం ద్వారా పరిష్కారం కాజాలదు. సూయజ్ కాలువ ఈజిప్టు ప్రజలు. ఆస్తి. దాని భవిష్యత్తును ఇతరులు నిర్ణయించడానికి వీలులేదు. బ్రిటిష్ ప్రజలంతా యుద్ధమునకు దారి తీయరాదని శాంతియుతంగా ఈ సమస్య పరిష్కరించబడాలని కోరుకుండగా బ్రిటిష్ ప్రభుత్వం యుద్ధసన్నాహాలు చేస్తూండటం శోచనీయం" అని ఈ రేడియో పేర్కొన్నది.

నేటి రాత్రి — నేటి రాత్రి

నయాగర ఫిల్మ్స్ సమర్పించు

'గులామ్ బేగమ్ బాద్‌షా'

తా; షీలారమణి, దిల్‌జిత్, డబ్లు. ఎమ్. ఖాన్ జానివాకర్,

ఒకే పర్యాయము:

స్టేట్ జియా శుభాష్

హైదరాబాద్. మల్లేపల్లి. ముషీరాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Noll

(Trupix) గిరి ఫిల్మ్స్ కార్పొరేషన్.

నేటి రాత్రి — నేటి రాత్రి

రతన్‌జ్యోతి వారి

'పేక్-చిల్లి'

మినర్వా కమల్ తాజ్‌మహల్

సికింద్రాబాద్. హైదరాబాద్. మల్లేపల్లి.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Noll

Trupix శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

5 వ సంయుక్త వారము.

ఆల్ ఇండియా పిక్చర్స్

'అన్‌జాన్'

నైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జానీవాకర్, పద్మిని.

జమ్‌బుడ్ మహాల్ రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

రాజేశ్వర్ టాకీసులో మహబూబ్‌నగర్ వద్ద జరిగిన రైలు ప్రమాదపు రీల్ చూపబడుచున్నది.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Noll

Trupix. జనరల్ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెని విడుదల.

5 వ సంయుక్త వారము.

శంకర్ ప్రొడక్షన్సువారి

సదారమ్ (తెలుగు)

స్టూడియో: ఏ.వి.ఎం

తారలు: ఎస్. జానకి, ముక్కామల, రేలంగి, కాళికి, ఇ. వి. సరోజ, కళ్యాణ్‌కుమార్.

చిత్రా టాకీస్ సికింద్రాబాద్.

నేడు సాయంత్రము 2-30 గంటలకు మ్యాటిని.

3 వ వారము.

లక్ష్మీ వరంగల్. సుందర్ ఖమ్మం.

(Trupix) కర్నాటక ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి — 4 వ సంయుక్త వారము — నేటి రాత్రి

మన గ్రామాల్లో సహజంగా కనిపించే..... డప్పుల కోలాటాలు మేజువాణీలు పెదపులి వేషాలు అనుపమ వారి ముద్దుబిడ్డలో తొలిసారి చూడండి.

ఇంటిల్లపాది చూడవలసిన చిత్రం.



అనుపమ వారి

"ముద్దుబిడ్డ" (తెలుగు)

నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వర్మ.

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

సాగర్ ★ ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-0, మరియు 9-30 Noll

రాజరాజేశ్వరి వరంగల్. నవయుగ రిలీజ్.

Cima

మీకు రోడ్డు గుర్తుల అర్థము తెలియునా?
దీని అర్థము ఏమిటి?



అవును! దాని అర్థము గతుకుల రోడ్డు.

ఈ చిహ్నమునకు అర్థము. ద్విశక్తిగల మోబిల్‌గ్యాస్‌తో ప్రతి గాలనుకు ఎక్కువ మైలేజీ, అధిక ఇంజను శక్తి లభించుట,అని అన్ని చోట్లగల మంచి డ్రైవర్లకు తెలియును

ద్విశక్తిగల

మోబిల్‌గ్యాస్

స్టాండర్డ్ - వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

(యు. ఎస్. ఎ. లో స్థాపించబడినది. కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)

V. 2806

ప్రకటన

హైదరాబాదు ప్రభుత్వం

హైదరాబాదు-దక్కన్.

పబ్లిక్ వర్క్సు శాఖలో టైపిస్టుగా నియామకం కొరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తులు 1956 సెప్టెంబరు 29 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు చేరవలెను.

అ. విద్యాయోగ్యతలు:- మెట్రిక్యులేషన్ పరీక్ష పాసై వుండవలెను. ఏదైనా పరిగణింపబడిన సంస్థనుంచి డ్రాయింగు పరీక్ష పాసై వుండవలెను.

ఆ. వేతనం:- పొజిషన్ గడువు ఒక సంవత్సరం. కట్టాడ రూ. 65- 2 1/2- 90.

ఇ. వయస్సు:- 1956 డిసెంబరు 31 వ తేదీ నాటికి 25 సంవత్సరాలకు మించి వుండకూడదు.

ఈ ఉద్యోగములు కాంట్రాక్టులైనవి. ఉభయపక్షములనుంచి ఒక నెల నోటీసుతో ఉద్యోగవిరమణ చేయవచ్చును.

సెలక్షనుకు పూర్వం అభ్యర్థులు ఇంటర్వ్యూ చేయబడుదురు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావడానికి లేదా డ్యూటీలో చేరడానికి అయ్యేఖర్చులు ఇవ్వబడవు. దరఖాస్తులు నిర్ణీతఫారాలపై వ్రాసి దాఖలు చేయవలెను. దరఖాస్తు ఫారాలను ఫారం 1 కి 8 అణాల చొప్పున చెల్లించి, హైదరాబాదు-దక్కన్, ఖైరతాబాదులోని జిల్లా విస్తా సౌధానికి ఎదురుగాగల ఈ దిగువ సంతకం చేసినవారి కార్యాలయం నుంచి పొందవచ్చును.

(సం.) సూపరింటెండింగ్ ఇంజనీరు తరఫున,
పి. డబ్ల్యూ. డి. హెడ్‌క్వార్టర్స్ సర్కిల్.

ప్రణాళిక వారోత్సవం

(స్వ. వి.)

వరంగల్లు, సెప్టెంబర్ 13

పంచవర్ష ప్రణాళికా వారోత్సవము పట్ల స్థానిక జిల్లా అధికారులు చూపిన అశ్రద్ధ ప్రజల లో తీవ్రమైన సంచలనాన్ని కల్గించింది.

అసలు వరంగల్లులో పంచవర్ష ప్రణాళికా వారోత్సవాలు జరుపబడిన సంగతే ప్రజలకు తెలియదు దీన్ని గురించిన ప్రచారం చేయటమే అధికారులకు చేతగాని పనిగా తోచింది- దీనికొరకు కేటాయించిన డబ్బును ప్రభుత్వాధికారులు తమతమ అధికారులకు టి పార్టీల క్రింద వినియోగించుకొన్నారట.

బహిరంగసభలు పెట్టి పేలాది ప్రజల సభలకు స్త్రీ పురుషులు చాల కాలికలతోనహా హాజరైనా, అధికారులు సమావేశాలకు హాజరు కాకపోవటం ఇవన్నీ జిల్లా అధికారుల అసమర్థతను చాటుచున్నవి.

శ్రీనివాస బాలాజీ భవనములో 15 వ తేదీ శనివారం సాయంత్రం 6-30 లకు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ సీతారామయ్య తీంద్రుల వారిచే శ్రీహరినామ కీర్తనము, భజన నిర్వహింపబడుతాయి.

వాణిజ్య వార్తలు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటీ

హెలిఫోన్ నం. 4941

(స్టాక్ రేట్లు)

హైదరాబాద్, 14-9-1956

120 శేర్ల పల్లా ఓపెనింగ్

గడ్డి బియ్యం	50 8-0	51-8-0
నింబుల్లు	53 8-0	52 8-0
సాంబుల్లు	61-0-0	63 0-0
సూకలు	40-0-0	42-8-0
వరంగల్ సాంబ	63 0-0	65-0-0
కందులు పెద్దవి	45-0-0	47-8-0
కందులు చిన్నవి	42-9 0	44-0-0
మినుములు	55-0-0	56-0-0
పెసరలు	38-8-0	40 0 0
శెట్లం	39-10-0	45-0-0
తెల్లజొన్నలు	46-0-0	53-0-0
పచ్చజొన్నలు	40-0-0	42 8-0
మిరపకాయలు	180-0-0	235-0-0
తొడ్డుమిర్చి	160-0-0	187-0-0
పసుపు	80-0-0	89-0-0
పెనట్టు	30-0-0	46-0-0
ఉల్లిగడ్డ కొత్తది	15-0-0	16-0-0
వింతవంటి కొత్తది	50-0-0	60-4-0
నువులు	44-8-0	45-0-0
తెల్లనువ్వులు	110-0-0	120-0-0
ఇలాటివలుకుచి (నం॥ 1.3)		58-0-0
జోధపశక్కరి (నం॥ 1 3)		69-0-0
ఆముదాలు		55-0-0
పెద్దశనగపప్పు		68-0-0
చిన్నశనగపప్పు	58-0-0	60-0-0
శనగపప్పు	48-0-0	53-0-0
పెసరపప్పు	55-0-0	60-0-0
మినుపపప్పు	83-0 0	85-0-0
అంకపిండి		45-0-0
ధనియాలు	75-0-0	78-12-0
పులవలు	26-0-0	26-4-0
యిప్పపలుకు		47-0-0
పుల్లిగడ్డ పాతది	9-0-0	10-0-0
యిప్పపలుకు	47-0-0	47-12.0

12 శేర్ల మణుము

అల్లం	4 0-0	5-0-0
రాల్లిగడ్డ	7-0-0	9-8-0
పలుకు-నూనె		16-4-0
ఆలుగడ్డ	4-2-0	4-4-0

40 శేర్ల మణుము

నెయ్యి	120-0-0	140-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

గోధుమపిండి (హోల్ సేల్) రు. 15-4-0. 40శే॥ మణుగు
,, (రిటైల్) ,, 16-0-0 ,, ,, ,,

ఎక్స్-మిల్ ధరలన్నీ అమ్మకంపన్ను కాకుండానే

సంప్రదించండి.

జి. స్టేట్ మిల్స్

సిద్దంబర్ బజార్, హైదరాబాద్-(ద)

Ka nal. ఫోన్ నెం. 5359.

గ్రామ వార్తలు

గద్వాలలో కవి సమ్మేళనం

గద్వాల, సెప్టెం 14

వినాయక చతుర్థి సందర్భాన గద్వాల హైస్కూల్ విద్యార్థులచే విద్యార్థి వసతి గృహములో కవి సమ్మేళనం ఏర్పాటు గావింపబడెను.

శ్రీ సుబ్బాశాస్త్రిగారి అధ్యక్షతన రెండు తోటల సమ్మేళన కార్యక్రమము ముగింపబడెను. యిందులో స్థానిక విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పట్టణ పౌరులలో శ్రీ టి. నాగప్ప పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు గొట్టిముక్కల కృష్ణమూర్తిగార్లు పాల్గొనిరి.

రెండవరోజు అనగా 9-9-1956 న జరిగిన కార్యక్రమములో శ్రీ టి. నాగప్పగారు తాము రచించిన కవితను వినిపించుటకు ముందు సమ్మేళన ఉద్దేశాన్ని గూర్చి ప్రసంగించిరి.

కాంగ్రెస్ బహిరంగసభ

హుజూరాబాద్, సెప్టెం 14

9-9-56 తేదీన హుజూరాబాద్ తాలూకాకు చెందిన గట్లనర్సింగాపురము గ్రామములో తాలూకా కాంగ్రెస్ ఆధ్వర్యమున బహిరంగసభ జరుపబడెను. అందులో కాంగ్రెస్ కార్యకర్తలు ఉపన్యసించిరి. 1వపంచవర్ష ప్రణాళిక సాధించిన విజయముల మూర్తులు, భారత ప్రభుత్వము ప్రజల క్షేమము కొరకు చేసే మంచి కార్యక్రమాలు మరింత చెప్పినారు. ఈ తాలూకాలో ఎస్. ఇ- ఎస్- బ్లాకు నుండి ప్రజల సౌకర్యాలకు ఏమేమి పనులు జర్గుచున్నవో వివరించారు. గట్లనర్సింగాపురము కొరకు గవర్నమెంటు ఎస్- ఇ- ఎస్- బ్లాకు నుండి చేయనున్న పనులు, గ్రామ ప్రజల కొఱకు ఒక రేడియో ఒక అసెంబ్లీ హాలు కట్టించుట, అందులో లైబ్రేరీ నెలకొల్పుట సాయంత్రము గ్రామ ప్రజలు ఆడుకొనుటకు వాలీబాల్ సామగ్రి, పాఠశాల భవననిర్మాణము; ఒక వాగుపై రోడ్డాము నిర్మాణము మొదలగునవి. అందులో ప్రతిదానికి నాల్గవపంకు చెల్లించ వలెనని మన మంతా చెల్లించిన తొందరగా పైపనులు నిర్విఘ్నముగా కొనసాగునని ఉపన్యసించినారు. తరువాత తాలూకా కాంగ్రెస్ బ్రద్రకథ దళమైన మోహన్ దళముచే రైతు నాయకుడు బుర్రకథ చెప్పబడెను. సభకు దాదాపు 7, 8 వందలమంది హాజరైనారు. తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు సభ విజయవంతముగా ముగిసెను.

గజానన మహోత్సవము

కామారెడ్డి, 14 9-56

స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థిసంఘమువారు యథాపూర్వముగా ఈవత్సరము గజానోత్సవము 8 సెప్టెంబర్ మొదలుకొని 16 ఆదివారమువరకు ప్రతినిత్యము ఉపన్యాసములతోను పురాణములతోను యీ ఉత్సవమును జరుప నిశ్చయించిరి. చతుర్థినాడుదయం గజాననుని ప్రతిష్ఠ మరియు అర్చనాదులు జరిగినవి. ఆపిమ్మట శ్రీ వేణుగోపాలరెడ్డి స్థానిక తాసీలుదారుగారి అధ్యక్షతలో బ్రహ్మశ్రీ వెంకటావధానియమ్- ఇ- ఆనర్సు గారు "వేళ్ళకు పైన ఉపన్యసించుచు, తెనుగు పద్యగల మెరుగులను తెలుపుతూ, కవివరులు అభిప్రాయములను ఉదాహరణ పూర్వకముగా వివరిస్తూ, పాశ్చాత్యవిద్వాంసుల మన్ననల నందిన మన ఈ తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని మనవారలే నిరాదరణతో చూస్తున్నారు, అవిధముగా హేయుభావముతో జాడకన్నభాషయందధికారాభిమానులైనచో భాషాభివృద్ధి కలుగునని ఇట్టి సహేతుకమైన ఉదాహరణలతో వారు ఉపన్యాసమును ఉపసంహరించిరి.

పిమ్మట స్థానిక తెలుగుపండితులగు బ్రహ్మశ్రీ బండి కోదండరామశర్మ భాషాప్రవీణగారి వందనసమర్పణతో నాటి ఉదయ కార్యక్రమం సమాప్తమయినది.

సాయంత్రం 5 గంటలనుండి విద్యాప్రవీణ శ్రీ టి- వెంకటేశ్వరశర్మగారిచే శమంతకోపాఖ్యానపురాణకాలక్షేపము జరుపబడినది. పిదప కూచిపూడి వేదాంతం సాంబయ్యగారిచే వరయోధిత, కచ్చే, జరుపబడినది. ఇట్టి కార్యక్రమమునకు స్థానిక ప్రముఖులు, మరియు ఉన్నతోద్యోగులువచ్చి నాటి కార్యక్రమమును దిగ్విజయపరిచిరి.

మానుకోట హైస్కూలు విద్యార్థుల సంఘసేవ

మానుకోట, సెప్టెంబర్ 12

తాలీపార్థమి సెలవు రోజున ఉపాధ్యక్షుడు శ్రీ కె. బాలరాజు, కార్యదర్శి శ్రీ కె.లక్ష్మారెడ్డి విద్యార్థి సంఘ అధ్యక్షుడు, శ్రీ టి- యల్. నర్సయ్య శ్రీ ఎస్. సీతారాంరెడ్డి ఆధ్వర్యమున కొత్తబజారు గుండాబండ్లు, కార్లు నడుచుటకు వీలులేని బురదతో కూడినరోడ్డు అరువదియైదు గడుల కొత్తబజారు నివాస విద్యార్థులతో బాగుచేయబడినది. ఈ రోడ్డు పొడవు 8గ. వెడల్పు 6గ. దీనిని బాగుచేయుటకు 60 బండ్ల రాళ్ళు 60 బండ్ల మొరమట్టినిచ్చినది. ఇట్టి రాళ్ళును మొరమును విద్యార్థులు స్వయముగా బండ్లలోనింపి లాగుకొని వచ్చినారు. ఈ పనిని వీరు అమిత ఉత్సాహముతో చేసినారు. శ్రీయుత కంట్రాక్టర్ పి. రాజన్నగారు ఈ రోడ్డునకు కావలసిన పరికరముల సహాయము చేసినారు.

ప్రణాళిక వారము

నిర్మల్, సెప్టెం 14

తాలూకా నిర్మల్‌లోని లక్ష్మణ్ చంద గ్రామములో ప్రణాళికా వారము పంచాయత్ కమిటీ తరఫున జరుపబడెను. ఈ ఉత్సవములలో ప్రజలు ఉత్సాహముతో పాల్గొనిరి. ప్రణాళికా విషయము పరోక్షమైన విద్యాలయము యొక్క ప్రెసిడెంట్‌గారను శ్రీ గోపాల్ రెడ్డి మరియు కార్యదర్శియగు శ్రీదోంతుల చిన్నయ్య మొదలగువారు ప్రసంగించిరి సర్పంచ్‌గారి అధ్యక్షతన ఈ సభలు జరుపబడెను.

మరియు విద్యావిహీనతను తొలగించండి వ్యవసాయమును అభివృద్ధి పరచండి ప్రభుత్వమునకు సహాయపడండి అను నినాదములతో రోజు సభలు ముగింపబడినవి.

ప్రజాహిత గ్రంథాలయం

మానవర్తి, సెప్టెం 14

ప్రజాహిత గ్రంథాలయ ప్రారంభోత్సవము మానవర్తి పూర్వ విద్యార్థి సమాజము ఆధ్వర్యమున శ్రీ ఓద్దె రాజ నరహరిరావుగారు పంచాయతీబోర్డు అధ్యక్షులకరకమలములచే ప్రారంభింపబడెను.

శివాలయముముందు సాయంత్రము 4-30 లకు పెద్ద బహిరంగసభ శ్రీ జి. రంగాచార్యులుగారు ప్రధాన సోపాధ్యాయులు మాధ్యమిక పాఠశాల అధ్యక్షతన జరుపబడెను.

సమావేశములో గ్రంథాలయ ప్రాముఖ్యమును గురించి శ్రీ ఇ. మధుసూదన్ రావుగారు పీరుగల్లు పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎ.లక్ష్మణరావుగారు కార్యదర్శి సాహితీ బంధుబృందము పీరుగల్లు శ్రీ వి-జె గుప్త పంచాయతీబోర్డుసభ్యులు మరియు శ్రీ పి. సంబెరు మాండ్లక్యగారు సహాయోపాధ్యాయులు ఉపన్యసించిరి.

శ్రీ నరహరిరావుగారు ఉత్సాహముతో బహిరంగ సభయందు గ్రంథాలయముకొరకు 116 రు. స్వంతముగాను 116 రూ. పంచాయత్ బోర్డు సుడియు ఇప్పించుటకు వాగ్దానము చేసిరి.

ప్రస్తుతము గ్రంథాలయ కార్యనిర్వహణకు శ్రీ యస్. వెంకట్రాంనర్సయ్యగారు కార్యదర్శిగా నిర్వయింపబడినవి.

లగ్గింపులేకుండా సమాన మైన ఐ.జి.లో వేతనాల ఇవ్వడానికి రాజేశ్వర్ మిల్స్ మేనేజమెంటు అంగీకరించినది-

ఆసిఫ్‌నగరు అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ

1955 ఆగస్టులో హాయిదరాబాదుకు దేరువలోనున్న ఆసిఫ్‌నగరులో కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థయొక్క నరకుటూరు సంక్షేమ పథకంక్రింద ఒక అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ నెలకొల్పబడింది. ఆ ఫ్యాక్టరీ స్థాపనతో ఆ పథకంక్రింద సాగుతున్న అభ్యుదయకృషిలో రెండవదశ ప్రారంభమయినదనన్నమాట-

ఈ పథకంక్రింద మొదటిది అగ్గిపెట్టెలఫ్యాక్టరీ న్యూఢిల్లీకి చేరువలోని నజఫ్‌గఢ్‌లో నెలకొల్పబడింది- ఆతర్వాత ఆంధ్రరాష్ట్రంలోని విజయవాడలో ఒకటి, బొంబాయి రాష్ట్రంలోని పూనాలో మరొకటి నెలకొల్పబడ్డాయి.

ఈ ప్రాజెక్టులు విన్నరకం పరిశ్రమలను సహకారపద్ధతులపై పోత్సహించడానికి వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖయొక్క పథకంలోని అంతర్భాగాలు- పారిశ్రామిక,నగర ప్రాంతాలలోని క్రింది మధ్యతరగతి కుటుంబాలలోని స్త్రీల సముద్ధరణకు కేంద్రసంస్థ యీ కార్యక్రమాలను అమలు జరుపుతున్నది-

దేశంలో నిరుద్యోగం, తక్కువ ఉద్యోగాలు ఎక్కువ కావడంవల్ల, జీవన వ్యయమూ చాలా పెరిగిపోతున్నందున యీతరగతి ప్రజలు చాలదెబ్బ తిన్నారు- అందులో ముఖ్యంగా నెలకు 50 రూపాయలనుంచి 150 రూపాయలు ఆదాయంవచ్చే కుటుంబాలపరిస్థితి మరీఅధ్వాన్నంగా ఉంది అట్టి కుటుంబాలలోని స్త్రీలకు ధనార్జన సదుపాయాలను కల్పించడం స్త్రీసంక్షేమసంస్థల ప్రధానకర్తవ్యాలని కేంద్రసంస్థ గుర్తించి పారిశ్రామికసహకార సంస్థల తోడ్పాటుతో అమలు జరుపుతున్నది. ఈ పథకం క్రింద అట్టి కుటుంబాలకు చెందిన స్త్రీలు, తమ తీరిక సమయాలలో, అనువైన పరిశ్రమలలో పనిచేసి, పిల్లలకు చన్నీళ్ళతోడు మాదిరిగా తమ సంపాదనను పెంపొందించుకో వచ్చును. ఇందులో మరొక ప్రత్యేక సౌకర్యముకూడ వున్నది. అట్టి స్త్రీలు ఫ్యాక్టరీకి వెళ్ళగాని లేక తమ యిండ్లలోనే కూర్చునిగాని అగ్గిపెట్టెలను తయారు చేయవచ్చును.

ఆసిఫ్‌నగర్ ఫ్యాక్టరీ

ఆసిఫ్‌నగర్ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలోను, మిగతా పరగండాది ఇళ్ళవద్ద కూర్చుని పనిచేయడానికి ఏర్పాటులు చేయబడ్డాయి. అసలు ఫ్యాక్టరీలో సుమారు 300 మంది స్త్రీలు, 150 మంది ఫ్యాక్టరీలోను, 120 మంది ఇళ్ళవద్దవుండి పనిచేయవచ్చును. చందల్ గూడలో 1956 మే నెలలోను, గోల్కొండలో 1956 జూలైలోను పారిశ్రామిక సహకార సంస్థశాఖలు నెలకొల్ప బడ్డాయి. మొత్తం మూడుచోట్ల కలిపి 1500 మంది స్త్రీలు పనిచేయవచ్చును. వారు రోజుకు సగటున 1500 గ్రోసుల అగ్గిపెట్టెలు తయారుచేయవచ్చును. ఆసిఫ్ నగర్‌లోని అగ్గిపెట్టెల పారిశ్రామిక సహకారసంస్థ 1955 ఆగస్టులో రిజిస్టరు చేయబడి, కేంద్ర ప్రభుత్వ దేశీయాంగమంత్రి శ్రీ జి.బి. పంత్ చే 1955 ఆగస్టు27న ప్రారంభింపబడింది. హైదరాబాదు రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంస్థ నెలకొల్పిన ప్రత్యేక సంఘం వారు ఆ ప్రాంతంలోని కుటుంబాలను గురించి పరిశీలనలు జరిపారు. ఆ సహకార సంఘంలో సభ్యులుగా చేరిన 450 మంది స్త్రీలలోను మాజీ సైనికుల కుటుంబాలకు చెందినవారు, గుమాస్తాలు, అధ్యాపకులు, ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకు చెందినవారు వున్నారు. అగ్గిపెట్టెల తయారీలో మూడునెలల పారిశ్రామిక శిక్షణ అనంతరం అగ్గిపెట్టెల ఉత్పత్తివారికి అప్పగించ బడింది.

ఉత్పత్తి పెంపుదల

ఆసఫ్‌నగర్‌లోని ప్రధానమైన ఫ్యాక్టరీ 1955 డిసెంబరు ఎనిమిదవ తేదీన ఉత్పత్తిని ప్రారంభించింది. అప్పటినుంచి ఉత్పత్తి క్రమంగా పెరుగుతున్నది. ఇప్పుడు రోజుకు 200 గ్రోసుల అగ్గిపెట్టెలు తయారవుతున్నాయి. ఆ అగ్గిపెట్టెల అమ్మకం ఒక పలుకు బడిగల ఏజెంటుకు అప్పగించబడింది. అగ్గిపెట్టెల అమ్మకం రోజు రోజుకు పెరుగుతున్నది. ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిని ప్రారంభించినప్పటినుంచి 1956 మే వరకూ, కార్మికుల వేతనాల క్రింద 8,832 రూపాయలు, శిక్షణ పొందుతున్నవారికి స్టయిపెండ్ల క్రింద 14,000 రూపాయలు న్యాయమైనాయి. నగర కుటుంబ సంక్షేమ పథకం క్రింద కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ యిప్పటికి నాలుగు అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు నెలకొల్పింది. మరికొన్ని రాష్ట్రాలలో యిట్టి ఫ్యాక్టరీలు మరికొన్ని నెలకొల్పబడగలవు. కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ ధన సహాయంతో విన్న రకం పరిశ్రమల అభివృద్ధికి పారిశ్రామిక సహకార సంస్థలు నెలకొల్పబడగలవు- ఈ ప్రాజెక్టులను నెలకొల్పే విషయమై ప్రతిపాదనలను కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థయొక్క సలహా సంఘాలు పరిశీలిస్తున్నాయి.

గృహోపయోగాలకు సూర్యదర్శి వినియోగాలు

మాస్కో, సెప్టెంబర్ 14

నేడి ప్రశాంతమైన ఉజ్బెకిస్తాన్ పరిశ్రమలలోనూ, దైనందిన జీవితంలోనూ సూర్యరశ్మి మున్నెందు ఎక్కువగా వినియోగింపబడుచుంది. తాష్కెంట్‌లో సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన ప్రయోగ సూర్యరశ్మి సాంకేతిక కేంద్రంలో వివిధ రకాల సూర్యరశ్మి యంత్రాలు డిజైన్ చేయబడ్డాయి, పరీక్షింపబడ్డాయి, సూర్యరశ్మి సాయంతో స్వల్ప వ్యవధిలో మూడు వంటలతో భోజనం వండడానికి వీలుగా ఒక సుకుమారైన, సౌకర్య వంతమైన పొయి తయారు చయ్యబడింది. ఇది టెస్టు చేయబడి, ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి పరిశ్రమల కిస్తబడింది. సూర్యరశ్మిలో పనిచేసే బాయిలర్ (నీళ్లు కాచుకోడానికి), పవర్ పాల్ కూడా టెస్టులలో నెగ్గేయి. ఈ యంత్రాలుకూడా ఎక్కువగా ఉత్పత్తి చేయబడతాయి.

పవర్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలో పోస్టుగ్రేడ్ విద్యార్థి క్లిచ్‌టగ మేవ్ ప్రయోగ సూర్యరశ్మి సాంకేతిక కేంద్రంలో అనకృతి జనకమైన పరిశోధన చేశాడు. రిఫ్రిజిరేటింగ్ కోసం సూర్యరశ్మి వినియోగం పై ఒక సిద్ధాంత వ్యాసం రచించాడాయన. సూర్యరశ్మితో పనిచేసే ఒక రిఫ్రిజిరేటర్ (ఇంటిలో వాడుకునేది) కుడిజైన్‌ను గురించి అందులో వ్రాశాడు. అది సుకుమారైన యంత్రం, ఆర్థికంగా లాభదాయకం కూడాను. ఎండకాసే రోజులు ఎక్కువగావుండే మధ్య ఆసియా రిపబ్లికులలోని ప్రజలలో దీనికి గిరాకీ బాగావుంటుంది.

గ్రామసేవిక శిక్షణ కేంద్రం

ముఖ్యమంత్రి సందర్శన

హైదరాబాద్, సెప్టెం 14

హైదరాబాయి కోటలోగల కస్తూరిబా గ్రామసేవిక శిక్షణవిద్యాలయాన్ని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ఈనెల 12వ తేదీన దర్శించారు. గంటన్నరసేపు రామకృష్ణారావుగారు ఇక్కడ గడిపారు.

ఇందు శిక్షణపొందుతున్న అభ్యర్థినులు ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని జరిపారు. ఇక్కడ శిక్షణ పొందటానికై తెలంగాణా అన్నిజిల్లాలనుండి ఆంధ్రనుండి అభ్యర్థినులు వస్తున్నందుకు ముఖ్యమంత్రి తమ హర్షాన్ని తెలియజేశారు. గ్రామీణ మహిళా శిక్షణసంస్థేమానికై గ్రామసేవికలు ప్రధానమైనపాత్ర వహిస్తున్నారని వీరి సహాయ సహకారముల వల్ల రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈరంగంలో ఎక్కువఅభివృద్ధిసాధించబడగలదనిఆశిస్తున్నామనిఅన్నారు

తెల్‌గ్రేడ్, సెప్టెం 13

ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ అహ్మద్ సోకర్నో నిన్న మాస్కోనుండి విమానంలో ఇక్కడికి వచ్చాడు. ఆయన యుగోస్లావియాలో ఆరు రోజులపాటు పర్యటిస్తాడు.

గోవాలోని భారతీయ పెన్షనర్లు

పెన్షన్ల చెల్లింపుకు ఏర్పాటు చేయ పోర్చుగీస్ అంగీకారం

కొత్త ఢిల్లీ, సెప్టెంబర్ 14

ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని దూరాల క్రితం పోర్చుగీసు ప్రభుత్వం భారత ప్రభుత్వానికి గోవా డామన్ డయ్యాలలోని భారతీయ పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపుకై అవసరమైన సౌకర్యములు కలుగచేయుటకు అంగీకారాన్ని తెలిపిన దని తెలిశారు.

భారతీయ పెన్షనర్లకు 1955 డిసెంబర్‌నుండి పెన్షన్ల చెల్లింపు ఆపుచేయబడినది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పెన్షనర్లు ఈ పోర్చుగీసు స్థావరాలలో 677 మంది ఉన్నారు. వీరందరికీ గోవా లేనుపీఠికి నెలసరి రు. 12 వేలు పెన్షన్ ఇవ్వబడుతున్నది.

కలకత్తా విశ్వవిద్యాలయం

కలకత్తా, సెప్టెంబర్ 14

మయూర్‌భంజ్ మహారాణి సుచారుదేవి కలకత్తా విశ్వవిద్యాలయానికి కీర్తిశేషులగు తమ తండ్రి కేశవ చంద్రసేన్ పేరును శాశ్వతం చేయుటకై ఒక ఎండోమెంట్‌ను నిర్వహించడానికి రు. 10 వేల విరాళం ఇచ్చుటకు అంగీకరించారు. ఈ మొత్తంపై వచ్చే ఆదాయంతో యూనివర్సిటీ ఉపన్యాసాన్ని ఏర్పాటు చేయగలదు.

వి. రామచందర్ రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 14

భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ (కంపెనీలా సెక్షన్) ప్రాంతీయ డైరెక్టర్‌గా నియమింపబడిన వి రామచందర్ రావుగారు తమ నూతన పదవి నిర్వహించుటకు గాను సెప్టెంబర్ 23 వ తేదీన ఢిల్లీవెళ్ళుతున్నారు.

పెండి, బంగారు ధరలు

సముద్రాల రామచులు గారి చంద్రయ్యగారు తాం.

సిద్దంబర్ బజార్

టెలిఫోన్ నం. 4890.

హైదరాబాదు, సెప్టెంబర్ 11

బంగారం	102- 4-0
అశోకచక్ర	102-12-0
నవరసు	67- 8-0
పెండి 100 తు॥	171- 0-0
బిల్లర	1-12-0

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్

(స్థాపితము:- 1919)

ప్రధాన కార్యాలయము:

ఏపోలో వీధి, ఫోర్టు, బొంబాయి-1.

హైద్రాబాద్-[ద] బ్రాంచీ

నేడు

సిద్ధంబర్ బజార్,

హైద్రాబాద్- నందు

తెరువబడునని

తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

ఎఫ్. కె. ఎఫ్. నారిమన్

జనరల్ మేనేజర్.

నేడే చివరి రోజు

"ఆలశించిన ఆశాభంగం"

పై సామెతను ఉపయోగించకుండా ఉండలేక పోయాం. మా "ఆగస్టు అమ్మకం" నుండి ప్రయోజనాన్ని పొందినప్పుడు ఆ సామెతలోని నిజ స్వరూపం తెలియగలదు.

దీనికై చివరి రోజైన నేడే

దర్శించండి

నేటి ధరలు రేపు తొండవు

కేవలరామ్స్

దివైట్‌హౌస్

కింగ్స్‌వే - సికింద్రాబాద్

(K.P) ఫోన్ 7223

KEWALRAMS

అక్స్‌ఫర్డ్ లెదర్ అన్ని అవసరములకు ఉపయోగపడును



ఎవెరిబడి 13/15 మరియు సేవక్

నమ్మకమయిన రబ్బర్ సోల్‌తో చాలాకాలమువున్ని ఆకర్షణీయముగా నుండును.

లెదర్ సోల్, మరియు రబ్బర్ హీల్‌తో

బి.ఎస్.సి B.S.C. Quality Shoes

బాటాషూకంపెని ప్రయివేటు లిమిటెడ్ వారిచే తయారుచేయ బడినవి.

ప్రఖ్యాతి చెందిన అన్ని చెప్పుల దుకాణములలో లభించును.

గణేశుని ఊరేగింపు

గద్వేలు, సెప్టెంబర్ 14

మీనాజీపేట తా॥ గద్వాల్ జిల్లా మెదక గ్రామములో 8-9-56 రోజు సాయంత్రం 8 గంటలనుండి 12 గంటలవరకు గణేశఊరేగింపు జరుపబడినది. పందలాదిమంది ఈఉత్సవములో పాల్గొన్నారు. శ్రీకందరి బ్రహ్మలింగంగారిచే ఈఉత్సవము జరుపబడినది. శ్రీఆమర వెంకటేశంగారు సహాయపడినారు.